మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 01-12-2025 | సంపుటి : 14 | సంచిక :175 | పేజీలు :8 | వెల : 3 రూ |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| RangaReddy | Monday | 01-12-2025 | Volume :14 | Issue:175 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న

నమస్తే హైదరాబాద్

తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## రెండు బస్సులు ఢీ.. 11 మంది మృతి



**ఇంటర్నెట్ డెస్క్, నవంబరు30** తమిళనాడు రాష్ట్రంలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 11 మంది మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే.. శివగంగ జిల్లాలోని తిరుపత్తూరులో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ఈ ప్రమాదంలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. మరికొంత మందికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా.. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న

2లో

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ..
# 37 మంది లొంగుబాటు..



**ఇంటర్నెట్ డెస్క్:** ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దంతెవాడ జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న 'లోన్ వర్రాటు', 'పూనా మర్గం' పథకాలకు ఆకర్షితులై 37 మంది మావోయిస్టులు ఆదివారం లొంగిపోయారు. వీరిలో 27 మందిపై మొత్తం రూ. 65 లక్షల రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. హింసామార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ పునరావాస విధానంపై తమకు పూర్తి నమ్మకం ఉందని లొంగిపోయిన మావోయిస్టులు పేర్కొన్నారు. దంతెవాడలోని డీఆర్‌జీ కార్యాలయంలో పోలీసు, సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారుల సమక్షంలో వీరు లొంగిపోయారు. వీరిలో 12 మంది మహిళలు కూడా ఉన్నారు. వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ మాట్లాడుతూ మా నిరంతర ప్రయత్నాలు, స్థానిక ప్రజల మద్దతు ఫలించాయి. అడవుల్లో జీవించడం కష్టంగా మారిందని, పోలీసులు అన్ని ప్రాంతాలకు చేరుకుంటున్నారని, గ్రామస్తుల నుంచి కూడా మద్దతు లభించడం లేదని లొంగిపోయిన వారు చెబుతున్నారు" అని వివరించారు. లొంగిపోయిన వారిలో కొందరు సీనియర్ మావోయిస్ట కమాండర్లకు బాడీగార్డులుగా పనిచేసిన వారు కూడా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పునరావాస విధానం ప్రకారం లొంగిపోయిన వారికి రూ. 50,000 ఆర్థిక సాయంతో పాటు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ, వ్యవసాయ భూమి వంటి అదనపు ప్రయోజనాలు అందిస్తారు. గత 20 నెలల్లో దంతెవాడ జిల్లాలో

2లో

## కవిత మరో కీలక నిర్ణయం



**హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 'జాగృతి జనంబాట యాత్ర'పై మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. డిసెంబర్ 4వ తేదీ నుంచి జనంబాట కొనసాగించాలని నిర్ణయించారు. అక్టోబరు 25వ తేదీన నిజామాబాద్‌లో కవిత జనంబాట యాత్ర ప్రారంభించిన విషయం తెలిసిందే. మహబూబ్‌నగర్, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, హన్మకొండ, నల్గొండ, మెదక్, ఖమ్మం, రంగారెడ్డి, వనపర్తి, కామారెడ్డి జిల్లాల్లో యాత్ర పూర్తి చేశారు. కామారెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ రావడంతో గ్రామీణ జిల్లాల్లో యాత్రను నిలిపివేశారు కవిత. గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ లేని మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో డిసెంబరు నాలుగో తేదీ నుంచి ఏడో తేదీ వరకు యాత్ర నిర్వహించాలని భావించారు. ఈ మేరకు తెలంగాణ జాగృతి కార్యాలయం సవరించిన షెడ్యూల్‌ను ఇవాళ (ఆదివారం) ప్రకటించింది. హైదరాబాద్ జిల్లాలో డిసెంబర్ 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు యాత్ర చేపట్టను న్నారు కవిత.

2లో

## నదీ జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం:
### -ఎంపీ సురేశ్‌రెడ్డి

**ఢిల్లీ, నవంబర్ 30 (నమస్తే హైదరాబాద్) :** రాష్ట్రాలకు వచ్చే నిధుల వాటాపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరగాలని బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి సూచించారు. ఇవాళ(ఆదివారం) ఢిల్లీలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సురేశ్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నాలుగు అంశాలపై పార్లమెంట్‌లో చర్చించాలని తాము డిమాండ్ చేశామని అన్నారు. తెలంగాణలో ఖరీఫ్ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి చాలా తక్కువ సహాయం అందిందని తెలిపారు. దేశంలో పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చట్టాల్లో మార్పులు తీసుకురావాలని అఖిలపక్ష సమావేశంలో కోరామని అన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పేపర్లకే పరిమితం అవుతుంది కానీ రైతులకు న్యాయం జరగడం లేదని చెప్పుకొచ్చారు. 16వ

2లో






# తెలంగాణలో కొత్తగా 4 విమానాశ్రయాలు

**హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణలో ప్రస్తుతం.. హైదరాబాద్‌లో బేగంపేట ఎయిర్‌పోర్టుతో పాటు శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ విమానాశ్రయాలు మాత్రమే ఉన్న విషయం తెలిసిందే. కాగా.. తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ వరంగల్ జిల్లాలోని మామునూరులోని విమానాశ్రయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు నిర్ణయించటమే కాకుండా.. ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే.. ఎయిర్ పోర్ట్ విస్తరణకు 256 ఎకరాలు అవసరముండగా.. అందు కోసం పరిపాలనా అనుమతులు ఇస్తూ .. 205 కోట్ల నిధులను కూడా విడుదల చేసింది. అంతేకాదు.. నవంబర్ 19వ

2లో


## అమెరికాకు తగ్గిన భారత్ ఎగుమతులు..

అధిక పన్నుల కారణంగా అమెరికాకు భారత ఎగుమతులు గణనీయంగా తగ్గిపోయాయి. మే నెలతో పోలిస్తే అక్టోబర్‌లో అమెరికాకు భారత్ ఎగుమతులు 28.5 శాతం మేరకు తగ్గిపోయాయి. ఈ విషయాన్ని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. ఈ ఏడాది మే నెల నుంచి అక్టోబర్ మధ్య ఎగుమతులు 8.83 బిలియన్ డాలర్లు (రూ.78, 500 కోట్లు) నుంచి 6.31 బిలియన్ డాలర్లు (రూ.56, 000 కోట్లు)కు తగ్గిపోయాయి భారత దేశ ఉత్పత్తులపై ఏప్రిల్ 2వ తేదీన అమెరికా అధ్యక్షుడు

2లో



## భర్త మరణం.. ఆ వ్యాధి బారిన పడ్డా..



ఒకప్పటి సీనియర్ నటి భానుప్రియ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందం, అభినయం కలగలిపిన హీరోయిన్స్ లో భానుప్రియ టాప్ 10 లో ఉంటుంది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ముఖ్యంగా నృత్య కళాకారిణి అయిన ఆమె డ్యాన్స్ కు

2లో

## అలాంటి వారి 'చేయూత'
# పింఛన్లు రద్దు..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పింఛన్ల పథకంలో అనర్హులకు పెన్షన్లు అందుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో అనర్హులను ఏరివేసేందుకు ప్రభుత్వం ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టిన పైలట్ సర్వేలో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. అతి చిన్న మండలమైన మావలలో



## రాహుల్ గాంధీకి కేటీఆర్ సంచలన లేఖ

**హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే హైదరాబాద్) :** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఇవాళ(ఆదివారం) బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ ను స్వతంత్ర భారత దేశంలో అతిపెద్ద భూ కుంభకోణాల్లో ఒకటని ఆరోపణలు చేశారు. అత్యంత అవినీతితో కూడుకున్న ఈ విధానం తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర ఆందోళన, అనుమానాలు కలిగిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌కు తెలుసా.. లేకపోతే కావాలని మౌనంగా ఉన్నారా అని ప్రశ్నించారు. ఈ అవినీతి కారణంగా అత్యంత విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలు వాటి అసలు మార్కెట్ విలువలో నామమాత్రపు ధరకే పూర్తిగా సొంతం చేసుకోవడానికి వీలు కల్పిస్తోందని అన్నారు. దీనివల్ల తెలంగాణ ప్రజలకు రూ.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని కేటీఆర్ హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలోని బాలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, ఉప్పల్, మల్లాపూర్, రామచంద్రాపురం, హయత్‌నగర్ వంటి కీలక క్లస్టర్‌లలో గత ప్రభుత్వాలు సుమారు 9,300 ఎకరాల పారిశ్రామిక భూమిని కేటాయించాయని గుర్తుచేశారు. ఈ భూములను మొదట పారిశ్రామిక వృద్ధి, ఉపాధి కల్పన, దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి రాయితీ ధరలకు ఇచ్చారని పేర్కొన్నారు కేటీఆర్.



2లో

# రెండు బస్సులు ఢీ.. 11 మంది మృతి

పోలీ సులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగా త్రులను వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. గాయ పడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే, ఇటీవల హైదరాబాద్ సరిహద్దులో ఆర్టీసీ బస్సు కంకర లోడ్‌తో ఉన్న ట్రక్‌ను ఢీకొని.. 19 మంది ప్రాణాలు కోల్పోయారు.. దీనికంటే ముందు కర్నూలులో ప్రైవేట్ బస్సులో మంటలు వ్యాపించి 19 మంది సజీవదహనమైన సంగతి తెలిసిందే.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ.. 37 మంది లొంగుబాటు..

165 మంది రివార్డు ఉన్న మావోయిస్టులతో సహా మొత్తం 508 మంది లొంగిపోయారని అధికారులు తెలిపారు. ఈ పరిణామం హింసారహిత బస్తర్ దిశగా వేసిన మరో కీలక అడుగు అని వారు అభివర్ణించారు.

# కవిత మరో కీలక నిర్ణయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 18, 19 తేదీల్లో, గద్వాల జిల్లాలో 21, 22 తేదీల్లో యాత్ర నిర్వహించనున్నారు. యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, సూర్యాపేట, సిరిసిల్ల, జనగామ, భూపాలపల్లి, ఆసిఫాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, ములుగు, జగిత్యాల, మహబూబాబాద్, నిర్మల్, నారాయణపేట, సిద్ధిపేట, మంచిర్యాల జిల్లాలో ఫిబ్రవరి మూడో వారం వరకు యాత్ర కొనసాగించనున్నారు కవిత.

# నదీ జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం: ఎంపీ సురేశ్‌రెడ్డి

ఫైనాన్స్ కమిషన్ నివేదికపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని కోరారు. రాష్ట్రం నుంచి కేంద్రం రూపాయి తీసుకుంటే 48 పైసలు మాత్రమే తిరిగి రాష్ట్ర అభివృద్ధికి వస్తోందని..ఇది సరికాదని పేర్కొన్నారు ఎంపీ సురేశ్‌రెడ్డి.

అభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు అన్యాయం జరగకూడదని సూచించారు. డిలిమిటేషన్ వల్ల కూడా దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గే అవకాశం ఉందని..దీనిపై ప్రజల్లో ఆందోళన ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రాల పెండింగ్ అంశాలు, డిమాండ్లను పార్లమెంట్‌లో చర్చించాలని అఖిలపక్ష సమావేశంలో కోరామని అన్నారు. 'సర్'పై పార్లమెంట్‌లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు ఏ ఓటరును ఓటర్ జాబితా నుంచి అనైతికంగా తొలగించకూడదని సూచించారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత తెలంగాణ హక్కులను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని చెప్పుకొచ్చారు. నదీ జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని.. ఈ విషయంపై కూడా పార్లమెంటులో తమ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీకి కేటీఆర్ సంచలన లేఖ

అయితే, కొత్త %ఎ×ూా% కింద, పారిశ్రామిక భూములను కలిగి ఉన్నవారు ఇప్పుడు ఆ భూములను వాణిజ్య లేదా నివాస జోన్‌లుగా మార్చుకోవడానికి %ూ=ూ% (సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం) విలువలో కేవలం 30శాతం మాత్రమే చెల్లిస్తే చాలని చెప్పుకొచ్చారు. ప్రస్తుత మార్కెట్ ధరల చాలా రెట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ, ఈ విధానం ప్రజలకు దక్కాల్సిన ఆస్తులను తక్కువ ఖర్చుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి, లక్షల కోట్ల విలువైన భూమిని నామమాత్రపు ధరకు క్రమబద్ధీకరిస్తోందని తెలిపారు.

వేల కోట్ల విలువైన ఆస్తుల మార్పిడికి 45 రోజుల్లో ఫాస్ట్-ట్రాక్ ఆమోదాలు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయంపై కూడా సందేహాలు వ్యక్తం చేశారు. ఇంత తొందరపాటుతో కూడిన ప్రక్రియలో పారదర్శకతలేదని, కేవలం డబ్బులు దండుకోవాలనే సరైన విచారణ లేకుండానే ఈ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొందరపాటుతనం, ఈ మొత్తం పాలసీలో దాగున్న రాజకీయ అవినీతి అనేక ప్రశ్నలను లేవనెత్తుతోందని ధ్వజమెత్తారు.

అలాగే, రాహుల్ గాంధీకి రెండు కీలక ప్రశ్నలు సంధించారు కేటీఆర్. తెలంగాణలో పెద్దఎత్తున జరుగుతున్న అక్రమాల గురించి వెంటనే స్పందించాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న రూ.5 లక్షల కోట్ల అవినీతి స్కామ్‌ని అడ్డుకోవాలని సూచించారు. లేకపోతే దేశ చరిత్రలోనే అతిపెద్ద భారీ భూ కుంభకోణంలో రాహుల్ గాంధీ మౌనంగా ఉ ఒడటం సరికాదని అన్నారు. రాహుల్ గాంధీ స్పదించకపోతే ఈ స్కాంలో భాగస్వామ్యం ఉందని, కాంగ్రెస్ హైకమాండ్ అనుమతితోనే రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణం తెలంగాణలో జరుగుతోందని భావించాల్సి ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ ఈ అంశంలో ఇప్పటికైనా మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ భారీ అవినీతికి అడ్డుకట్ట వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ తన అవినీతి కోసం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెడతామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తాము ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తునే ఉంటామని స్పష్టం చేశారు. తాను రాస్తున్న ఈ బహిరంగ లేఖకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ హై కమాండ్ ఇచ్చే సమాధానం తెలంగాణ ప్రయోజనాలను కాపాడే విధంగా ఉండాలని కోరారు కేటీఆర్.

# భర్త మరణం.. ఆ వ్యాధి బారిన పడ్డా..

సపరేట్ ఫ్యాన్ బేస్ ఉందని చెప్పొచ్చు. తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో ఎన్నో సినిమాల్లో నటించి మెప్పించిన భానుప్రియ.. హీరోయిన్ గానే కాకుండా సపోర్టింగ్ రోల్స్ లో కూడా నటించి మెప్పించింది. ఇక భానుప్రియ చివరగా అయలాన్ సినిమాలో కనిపించింది. గత కొంతకాలంగా ఆమె బయట చాలా రేర్ గా కనిపిస్తుంది. సినిమాలు కూడా చేయడం మానేసింది. దీంతో అసలు ఆమెకు ఏమైంది అని అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక చాలాకాలం తరువాత భానుప్రియ ఒక యూట్యూబ్ ఛానెల్ కి ఇంటర్వ్యూ ఇచ్చింది. అందులో అనేక విషయాలను అభిమానులతో పంచుకుంది. భర్త మరణం తరువాత తనకు మతిమరుపు వ్యాధి వచ్చినట్లు ఆమె చెప్పుకొచ్చింది.

కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే భానుప్రియ.. ఆదర్శ్ కౌశల్ అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. వీరికి అభినయ అనే కూతురు కూడా ఉంది.ఇక ఈ జంట 2005 లో విభేదాల కారణంగా విడిపోయారు. 2008 లో ఆదర్శ్ గుండెపోటుతో మరణించాడు. అప్పటి నుంచి భానుప్రియ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిపింది. తనకు ఏది గుర్తు ఉండడం లేదని, మతిమరుపు వ్యాధి వచ్చినట్లు తెలిపింది.

తన భర్త మరణం తనను బాగా కృంగదీసినట్లు భానుప్రియ తెలిపింది. అంతేకాకుండా తాను ఎంతో ఇష్టపడి నేర్చుకున్న డ్యాన్స్ మీద కూడా తనకు ఆసక్తి లేదని, ఈ మతిమరుపు కారణంగా ఆ స్టెప్పులు కూడా గుర్తులేవని చెప్పుకొచ్చింది. ఈ వార్త తెలియడంతో ఆమె అభిమానులు ఎంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన నటికి ఇలాంటి పరిస్థితి రావడం చాలా బాధాకరమని, ఆమె త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ కామెంట్స్ పెడుతున్నారు.

# అలాంటి వారి 'చేయూత' పింఛన్లు రద్దు..

నిర్వహించిన సామాజిక తనిఖీలో ఏకంగా 9 మంది అనర్హులు పింఛన్లు పొందుతున్నట్లు అధికారులు గుర్తించారు.

ప్రభుత్వం ఎంపిక చేసిన మావల మండలంలో సామాజిక తనిఖీ నిర్వహించేందుకు హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ఐదుగురు అధికారుల బృందం వచ్చింది. ఈ బృందం లబ్ధిదారుల జాబితాతో ఇంటింటికి తిరిగి విచారణ చేపట్టింది. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారుల అర్హతలను క్షుణ్ణంగా పోల్చి చూశారు. కేవలం 650 మంది లబ్ధిదారులు మాత్రమే ఉన్న చిన్న మండలమైన మావలలోనే 9 మంది అక్రమంగా పింఛన్లు పొందుతున్నట్లు తేలింది. ఈ ఫలితాలతో అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా సర్వే చేస్తే.. మరిన్ని అక్రమాలు, ఎక్కువ సంఖ్యలో అనర్హులు బయటపడే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం వివిధ కేటగిరీల కింద మొత్తం 73,717 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు. ప్రభుత్వం ప్రతినెలా వీరికి రూ. 16.22 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయిస్తోంది. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు వంటి వారికి నెలకు రూ. 2,016 చొప్పున, దివ్యాంగులకు రూ. 4,016 చొప్పున పింఛన్ చెల్లిస్తున్నారు. అయితే, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పింఛన్‌కు అర్హత పొందాలంటే గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక కుటుంబ ఆదాయం రూ. 1.50 లక్షలు లోపు ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో వార్షిక కుటుంబ ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉ ఒడాలి. కుటుంబ సభ్యులు ఎవరూ ప్రభుత్వ ఉద్యోగులు అయి ఉండకూడదు. కుటుంబానికి 7.5 ఎకరాలలోపు వ్యవసాయ భూమి ఉండాలి.

# అమెరికాకు తగ్గిన భారత్ ఎగుమతులు..

డొనాల్డ్ ట్రంప్ పది శాతం సుంకాలు విధించారు. ఆ తర్వాత సుంకాలు పెంచుకుంటూ పోయి ఆగస్టు చివరి నాటికి 50 శాతానికి పెంచారు. దీంతో అమెరికాకు భారత్ ఎగుమతులు గణనీయంగా తగ్గిపోయాయి. అలాగే పలు ఇతర దేశాలపై కూడా అమెరికా భారీగా సుంకాలు విధించింది. చైనాపై 30 శాతం, జపాన్ 15 శాతం సుంకాలు అమల్లో ఉన్నాయి. కాగా, రొయ్యలు, రత్నాలు, ఆభరణాలు, ఆటో భాగాలు, విద్యుత్ యంత్రాలు వంటి అనేక ఉత్పత్తి వర్గాలు తమ ఉత్పత్తుల్లో కొంత భాగాన్ని ఇతర ఆసియా, యూరోపియన్ మార్కెట్లకు మళ్లించాయి గత సంవత్సరంతో పోలిస్తే సెప్టెంబర్‌లో అమెరికాకు రత్నాలు, ఆభరణాల ఎగుమతులు 76 శాతం క్షీణించాయి అయితే వేరే మార్కెట్లను ఎంచుకోవడంతో మొత్తం రత్నాలు, ఆభరణాల ఎగుమతులు స్వల్పంగా 1.5 శాతం మాత్రమే తగ్గాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు ఎగుమతులు 79 శాతం, హాంకాంగ్‌కు 11 శాతం, బెల్జియంకు 8 శాతం పెరిగాయి. అయితే ఇతర ఆసియా దేశాలు గట్టి పోటీ ఇస్తున్న రంగాలైన కాటన్ దుస్తులు, క్రీడా వస్తువులు, కార్పెట్‌లు, తోలు పాదరక్షలు వంటి విభాగాలు ఎక్కువ ఇబ్బందిని ఎదుర్కొంటున్నాయి.

# తెలంగాణలో కొత్తగా 4 విమానాశ్రయాలు..

తేదీన ఎయిర్ పోర్టు పనులకు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా శ్రీకారం చుట్టనున్నారు. ఈ నేపథ్యంలోనే.. రాష్ట్రంలో కొత్తగా మరో నాలుగు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు కూడా రానున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. సోమవారం (నవంబర్ 18న) రోజున సచివాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి.. కీలక వ్యాఖ్యలు చేశారు. వరంగల్ మామునూర్ ఎయిర్ పోర్టుకు ఎన్ఓసీ సాధించామని.. దీంతో వరంగల్ ప్రజల కల నెరవేరబోతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ విమానాశ్రయాన్ని 8 నెలల్లో పూర్తి చేసేలా రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకున్నామన్నారు. 250 ఎకరాల ప్రభుత్వ భూమి ఎయిర్ పోర్టు కోసం ప్రభుత్వం నిధులు కూడా కేటాయించిందన్నారు. పాత ఒప్పందం రద్దుకు జీఎంఆర్ సంస్థను ఎంతో కష్టపడి ఒప్పించామని మంత్రి తెలిపారు.డిసెంబర్ మొదటి వారంలో ఢిల్లీ వెళ్లి.. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని కలుస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. ప్రతిపాదనలో ఉన్న మిగతా నాలుగు విమానాశ్రయాలను కూడా ఈ నాలుగేళ్లలో తప్పకుండా సాధిస్తామని మంత్రి కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు సాధిస్తామని మంత్రి పేర్కొన్నారు. విజయవాడ హైవే ఆరు లైన్ల రోడ్డు పనులను జనవరిలో ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. శ్రీశైలం క్షేత్రానికి రూ.7 వేల కోట్ల ప్రాజెక్టును సాధించనున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శ్రీశైలానికి రిజర్వ్ ఫారెస్ట్ గుండా 62 కిలోమీటర్ల మేర సింగిల్ పిల్లర్ ఫ్లైఓవర్ ప్రాజెక్టు సాకారమవుతోందని చెప్పుకొచ్చారు.నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ, మహబూబ్‌నగర్ సమీపంలోని దేవరకొండలో గ్రీన్‌ఫీల్డ్ (కొత్తగా ఏర్పాటుచేయడం) ఎయిర్‌పోర్టులు, వరంగల్ జిల్లా మామునూరు, పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్‌తో పాటు ఆదిలాబాద్‌లో బ్రౌన్‌ఫీల్డ్ (ప్రస్తుతం ఉన్నవాటిని అభివృద్ధి చేయడం) ఎయిర్‌పోర్టులు అభివృద్ధి చేయాలని గత ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే.. ఇందులో మామునూరు, జక్రన్ పల్లి, ఆదిలాబాద్‌లో మాత్రమే టెక్నికల్‌గా ఫీజిబిలిటీ ఉన్నట్టు ఏఏఐ గతంలోనే తెలపగా.. మిగతా విమానాశ్రయాల గురించి ప్రస్తవించలేదు. కాగా.. వాటితో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టును సాధిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 2018లో ప్రారంభం అయిన ఉప్పల్ స్కైవే పనులు ఇప్పటికి 30 శాతం మాత్రమే పూర్తయ్యాయని.. రాబోయే ఏడాదిన్నరలోపు నిర్మాణం పూర్తి చేస్తామని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. రీజినల్ రింగ్ రోడ్డును 2016లో నాటి ప్రభుత్వం ప్రకటించిందని.. కానీ అప్పటి నుంచి పనులను పెండింగ్‌లోనే పెట్టిందని మండిపడ్డారు. ఆర్ఆర్ఆర్ భూసేకరణకు ఇచ్చే నిధులపై స్పష్టత కోరితే కేంద్రం ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే.. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని దుయ్యబట్టారు. రీజినల్ రింగ్ రోడ్ భూసేకరణ పనులు పూర్తి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఓఆర్ఆర్ (%ూ==%) వల్లే ఆర్ఆర్ఆర్ కూడా హైదరాబాద్‌కు, తెలంగాణకు గేమ్ చేంజర్ కాబోతుందని కోమటిరెడ్డి తెలిపారు.

# బీసీల హక్కుల కోసం నిరసన తెలిపిన బిజెపి నాయకులు

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):**కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన భారీ హామీ పూర్తిగా పుకారుగా మారిందని, ఇప్పటికీ అమలు కాని ఈ వాగ్దానం ద్వారా తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కూకట్ పల్లి బీజేపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు.

ఈ నేపథ్యంలో బీసీల హక్కుల కోసం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి, హామీలను నిలబెట్టుకోని తీరుకు నిరసనగా ఆదివారం కూకట్ పల్లిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.

బీసీలను అభివృద్ధి పేరుతో వంచిస్తున్నారని, 42% రిజర్వేషన్ అమలు చేయకపోవడం ప్రభుత్వ వంచనకు నిదర్శనమని రాష్ట్రంలో అసంతృప్తి పెరుగుతుండటంతో ప్రజలు ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపు చూస్తున్నారని రాజేశ్వరరావు పేర్కొన్నారు.బీసీల హక్కుల కోసం బీజేపీ ఎప్పటికీ పోరాటం కొనసాగిస్తుందని, రిజర్వేషన్ల అమలును ప్రభుత్వం తక్షణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
నాయిని సూర్యప్రకాశ్ రావు,
అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు,
మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కొడిచర్ల మహేంద్ర,సీనియర్లు శంకర్ రెడ్డి ,సురేందర్



రెడ్డి , ఓబీసీ నాయకులు వెంకట స్వామి, పద్మయ్య , సుధా ,మల్లేష్ గౌడ్ ,వినోద్ కోడిచెర్ల ,కిశోరె ,పిట్ల మనోహర్ అలాగే డివిజన్ అధ్యక్షులు , మహిళా నాయకులు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు నడుం కట్టిన ప్రజా నాయకుడు బండి రమేష్



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):** కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్ లోని గాయత్రి నగర్ లో స్థానిక ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి అభివృద్ధి పనులు పరిశీలించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

స్థానిక ప్రజలతో కలిసి అక్కడి పరిస్థితులను అలాగే జరగాల్సిన అభివృద్ధి మరియూ సంక్షేమ పథకాల అమలు తీరుపై స్థానికులను అడిగి తెలుసుకుని వారితో కలిసి ఆ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున పాదయాత్ర నిర్వహించారు.

మూడు సార్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలు మంచి మెజారిటీ ఇచ్చి అసెంబ్లీకి పంపిస్తే కూకట్ పల్లి ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి చేయకపోవడం మా దురదృష్టమని స్థానిక ప్రజలు బండి రమేష్ తో మొరపెట్టుకున్నారు.

చేసిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపం ఉట్టిపడుతుందని కాంట్రాక్టర్లకు మేలు చేసే విధంగా మాత్రమే పనులు జరిగాయి తప్ప ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏమీ లేవని వారు వాపోయారు.

ఈ సందర్భంగా బండి రమేష్ స్థానికులతో మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాలు ఎవరు ఎలా పాలించినా ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల మేలు కోసం వారి అభివృద్ధి మరియూ సంక్షేమం కోసం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని ప్రజా శ్రేయస్సు దృష్ట్యా అభివృద్ధి పనుల్లో ప్రజలకు మేలు జరిగేలా పెద్దపీట వేస్తుందని తెలియజేశారు.

నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతీ సమస్య పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ అధ్యక్షులు బి బ్లాక్ తూము ప్రెసిడెంట్ తూము వేణు,జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, అల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మోయుజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి ,జమీర్ భాయ్, మస్తాన్ రెడ్డి, కనకయ్య, అబ్దుల్లా , ప్రకాష్ ముదిరాజ్ ,నరసింహ యాదవ్ ,శివ చౌదరి, సాయి తులసి , మరియు స్థానిక నాయకులు లక్ష్మణ్, శివ ,కృష్ణారావు ,రాజశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్‌లో పనిచేసిన వారికీ పార్టీ గుర్తింపు లభిస్తుంది

**(నమస్తే హైదరాబాద్):**జంపింగ్ పాలిటిక్స్‌తో కొంతకాలమే బాగుంటుందని, కానీ దీర్ఘకాలంలో రాజకీయాల్లో కొనసాగాలనుకుంటే అది సరైన మార్గం కాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్‌లో ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న చాలామంది నేతలు గతంలో ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌లలో పనిచేసినవారేనని ఆయన గుర్తు చేశారు. ఈ సంస్థలలో పని చేస్తే కాంగ్రెస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉ ఒటుందని ఆయన సూచించారు.శనివారం గాంధీ భవన్ ప్రాంగణంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, యూత్ నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే గుర్తింపు ఉంటుందని, గ్రామాలలో పనిచేస్తే ప్రజల నాడి తెలుస్తుందని అన్నారు. యూత్ కాంగ్రెస్‌లో పనిచేసిన నాయకులు కార్పొరేషన్ ఛైర్మన్‌లుగా, డీసీసీ అధ్యక్షులుగా ఎదిగారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఇలాంటి అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు.



# ఉప్పల్ శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థుల ప్రతిభ





**ఉప్పల్, నవంబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** శ్రీ సరస్వతి విద్య పీఠం ఆధ్వర్యంలో కుషాయిగూడ లో గల శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాల లో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ఉప్పల్ లోని శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు.ఈ పోటీలలో ఉప్పల్ శిశుమందిర్ లో 4.వ.తరగతి చదువుతున్న బర్ల దక్షిత విశేష ప్రతిభ తో 400 మీటర్ల పరుగు పదేం లో, లాంగ్ జంప్ లలో ప్రథమ బహుమతి పొందారు, దీనికి పాఠశాల ప్రబంధాకరిని, ఉపాధ్యాయులను, విద్యార్థులను మునుముందు ఎన్నో పథకాలు తేవాలని కోరారు, పాఠశాల కోశాధికారి ఉప్పొజి బలవంత చారి మాట్లాడుతూ శిశుమందిరి విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. శిశు మందిర్ విద్యార్థులను తీర్చిదిందేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన వివరించారు.

# దీక్ష దివాస్ ను పురస్కరించుకొని దుప్పట్లు పంపిణీ

## పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మాజీ హెూం మంత్రి మహమూద్ అలీ






**ఉప్పల్, నవంబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేపట్టిన చారిత్రాత్మక దీక్షను స్మరించుకుంటూ బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు బద్రుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ లో జరిగిన దీక్ష దివాస్ లో మాజీ హెూం మంత్రి మహమ్మద్ అలీ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు దుప్పట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ చేసిన ఉద్యమ పోరాటం, గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు గుర్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న తెగువతో నాలుగు కోట్ల మందిని ఏకం చేసి, కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు అన్ని రాజకీయ వ్యవస్థలను ఒప్పించి మెప్పించి కుల మతాలకు అతీతంగా ఏకం చేసిన దీక్షా దివాస్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.కేసీఆర్ సంకల్ప బలానికి, దీక్షాదక్షతకు సాక్ష్యం దీక్షా - దివస్ అని ఆయన అన్నారు.అరవై ఏండ్ల గాయాలు, వేదనలను తెలంగాణ కన్నీళ్లను తీర్చిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని ఆయన తెలిపారు.గాలి, నీరు, నేల ఉన్నంత కాలం తెలంగాణలో కేసీఆర్ అనే మూడక్షరాలు పదిలమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఇంతియాజ్ ,అజం అలీ, కలీం, కార్పొరేటర్లు దేవేందర్ , గీత ప్రవీణ్ ముదిరాజ్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో భారీగా చేరికలు

## - మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు పనగట్ల చక్రపాణి గౌడ్ ఆధ్వర్యంలో







**ఉప్పల్, నవంబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు పనగట్ల చక్రపాణిగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల్, మేడ్చల్ నియోజకవర్గాల నుండి భారీగా బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ చీఫ్ తిన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన నాయకులను టి ఆర్ పి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

ఈ సందర్భంగా తిన్మార్ మల్లన్న మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ అహర్నిశలు కృషి చేస్తూ 2028 లో బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ పి రాష్ట్ర ప్రధానకార్యదర్శి గంగాధర్, మేడ్చల్ జిల్లా ప్రధానకార్యదర్శి సంజీవ,బియ్య వెంకటేష్, జి.కృష్ణ కుమార్, అభిరామ్, కమలాకర్, శివ, మారుతి శ్రీనివాస్, సురేష్, బన్నాపురం నాగరాజు, సతీష్ కుమార్, లక్ష్మణ్, గణేష్, నర్సింగ్ రావు, సురేష్ బాబు, భరత్, లతో పాటు ఇతర నాయకులు, యువకులు పార్టీ లో చేరడం జరిగింది.

# పంచాయతీ ఎన్నికల వేళ.. ఆ గ్రామ మాజీ సర్పంచ్ అదృశ్యం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలం, సుభాష్ నగర్ గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్, ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి వల్లాల మంగమ్మ అదృశ్యం కావడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. రాత్రి నుంచి కనిపించకుండా పోయిన ఆమె ఆచూకీ కోసం పోలీసులు విచారణ చేపట్టారు. ఈ ఘటన వెనుక రాజకీయ కుట్ర కోణం ఉ ందా అనే విషయంపై ఇల్లందు మండలంలో చర్చోపచర్చలు జరుగుతున్నాయి.


ఎన్నికల ముందు అదృశ్యం..? ఏం జరిగింది?

వల్లాల మంగమ్మ భర్త, వల్లాల నరసయ్య ఇల్లందు పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి నుంచి మంగమ్మ కనిపించడం లేదని.. ఆమె ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ వస్తుందని తెలిపారు. బంధువుల ఇళ్లలో.. తెలిసిన వారి వద్ద ఆరా తీసినా ఆమె ఆచూకీ లభించలేదని వివరించారు తమకు ఇంట్లో ఎలాంటి కలహాలు లేవని.. అంతా సవ్యంగానే ఉన్నామని.. ఎవరితోనూ శత్రుత్వం లేదని నరసయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు మేరకు ఇల్లందు సీఐ తాటిపాముల సురేశ్ మిస్సింగ్ కేసు కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వల్లాల మంగమ్మ తిరిగి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయనున్నారు. ముఖ్యంగా డిసెంబర్ 3వ తేదీన నామినేషన్ వేయాల్సి ఉన్న నేపథ్యంలో.. ఆమె అనుమానాస్పదంగా అదృశ్యం కావడం ఈ కేసులో రాజకీయ



కోణంపై అనుమానాలను పెంచుతోంది. వల్లాల మంగమ్మ అదృశ్యమైన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మండలాధ్యక్షుడు శీలం రమేశ్తో పాటు పలువురు నాయకులు సుభాష్ నగర్లోని మంగమ్మ ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ.. రాజకీయ ఎత్తుగడల్లో భాగంగా వల్లాల మంగమ్మను బెదిరింపులకు గురిచేసినా లేదా అపహరించినా ఉపేక్షించేది లేదని.. ఎంతటి వారినైనా ఎదుర్కొని పోరాటం చేస్తామని హెచ్చరించారు. భర్త నరసయ్య సైతం తాము బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. ఏది ఏమైనా.. ఎన్నికల ముందు ఒక ప్రధాన అభ్యర్థి అదృశ్యం కావడం ఆ ప్రాంతంలో భయాన్ని.. ఆందోళనను పెంచుతోంది. పోలీసులు అన్ని కోణాల్లో లోతుగా విచారణ చేపడుతున్నట్లు సమాచారం.

# అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, నవంబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** ఈరోజు మల్లాపూర్ డివిజన్ సుభాష్ నగర్ కాలనీ లో వల్లెర్ల నరేష్ కన్నె స్వామి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడిపూజా కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరు మీద ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోయలకొండ రాజేష్ ,వంగేటి బాలిరెడ్డి స్వామి,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బాగ్ అంబర్పేట్ కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



**ఉప్పల్, నవంబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆదివారం బాగ్ అంబర్పేట్ కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి స్వగృహాన ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్, బీజేపీలు తోడు దొంగలంటూ హరీశ్ రావు విమర్శ

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కాంగ్రెస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆ రెండు పార్టీలూ తోడు దొంగలని, వారి మధ్య 'గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ' నడుస్తోందని ఆయన ఆరోపించారు. కల్వకుర్తికి చెందిన పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్?లో ఆయన నివాసంలో బీఆర్ఎస్లో చేరిన సందర్భంగా హరీశ్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర ప్రయోజనాలను, హక్కులను కాపాడటంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్ రావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజలకు బాకీ పడిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను 'మా బాకీ పైసలు ఎప్పుడు ఇస్తారు అని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ, తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ కూడా తేలేకపోయారని విమర్శించారు. పక్క రాష్ట్రాలకు కేంద్రం వేల కోట్లు కేటాయిస్తుంటే, తెలంగాణకు మాత్రం మొండిచెయ్యి చూపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో కళకళలాడిన హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాలు రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల వెలవెలబోతున్నాయని, రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు చేశారని దుయ్యబట్టారు.గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకులను ప్రజలు నిలదీయాలని ఆయన కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.



## 128వ ఎపిసోడ్ మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



**ఉప్పల్, నవంబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** బిజెపి నాయకులు పలుగుల అంజయ్య పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయన నివాసంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ మనసులో మాట ' 128 వ ఎపిసోడ్ మన్ కీ బాత్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ విచ్చేసి మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతోజు శ్రీనివాసాచారి , ఈశ్వర చారి, దర్శనల సుధాకర్, నారాయణ దాస్, తమ్మలి రవి, శ్రీనివాస, మధుసూదన్ కార్యకర్తలు, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లవర్‌తో సర్పంచ్ నామినేషన్ వేయించిన ప్రియుడు..




**నమస్తే హైదరాబాద్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. నామినేషన్ల పర్వం జోరుగా సాగుతోంది. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ పదవి కోసం 25,654 నామినేషన్లు, వార్డు స్థానాలకు 82,276 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల ప్రక్రియ వేళ ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లా తాళ్లపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ గౌడ్ అనే యువకుడు.. తన ప్రియురాలు శ్రీజతో సర్పంచ్ పదవికి నామినేషన్ వేయించాడు. ఈ గ్రామంలో ఎస్సీకి సర్పంచ్ స్థానం రిజర్వ్ అయింది. దీంతో పెళ్లి చేసుకోకుండానే ప్రేయసితో నామినేషన్ వేయించాడు. ఈ ఘటన సర్వత్రా చర్చనీయాంశమైంది.

ప్రస్తుతం ఆ యువతి బీటెక్ ఫైనల్ ఇయర్ చదవుతున్నట్లు తెలుస్తోంది. తల్లిదండ్రులకు చెప్పకుండా సదరు యువతి.. ప్రియుడితో కలిసి నామినేషన్ వేసింది. ఈ విషయం తెలుసుకున్న ఆ యువతి తల్లిదండ్రులు.. తమ కూమార్తె కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు తమకు రక్షణ కల్పించాలంటూ యువతి, యువకుడు కూడా పోలీసులను ఆశ్రయించారు. తన ఇష్టంతోనే చంద్రశేఖర్ వద్దకు వచ్చానని యువతి చెప్పింది. తనను ఎవరూ బలవతం చేయలేదని తెలిపింది. అనంతరం తనను గెలిపించాల్సిందా గ్రామంలో ప్రచారం చేసింది.

ఇలాంటి ఘటనే కరీనంగర్ జిల్లాలో జరిగింది. గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామానికి చెందిన ముచ్చె శంకర్ అనే వ్యక్తికి సర్పంచ్ కావాలనే చిరకాల కోరిక ఉంది. ఎన్నికల కోసం ఎప్పటినుంచో సన్నద్ధమవుతున్నాడు. ఇంకా పెళ్లి కాలేదు. పెళ్లి చేసుకుని తన భార్యను సర్పంచ్ కుర్చీలో కూర్చోబెట్టి చక్రం తిప్పుదామనుకున్నాడు. అయితే తాను అనుకున్న సమయం కంటే ముందే ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో హడావిడిగా నల్గొండకు చెందిన ఓ యువతిని పెళ్లి చేసుకున్నాడు. అనంతరం భార్యను ఓటర్ జాబితాలో చేర్చడానికి దరఖాస్తు చేసుకున్నాడు.

దురదృష్టవశాత్తు ఓటర్ జాబితాలో దరఖాస్తు చేసుకునే గడువు ముగిసిపోయింది. దీంతో ఓటర్ జాబితాలో శంకర్.. తన భార్య పేరు నమోదు చేయించలేకపోయాడు. సర్పంచ్ ఎన్నిక కోసం తొందరపడి పెళ్లి చేసుకుంటే.. అసలు పని కాకపోవడంతో తెగ బాధపడిపోతున్నాడట శంకర్. కానీ ఇప్పటికైనా అతడు ఓ ఇంటివాడయ్యాడని చుట్టుపక్కల వాళ్లు అనుకుంటున్నారట.

కాగా, రెండో విడత ఎన్నికలకు సంబంధించి ఆదివారం (నవంబర్ 30) నోటిఫికేషన్ విడుదలైంది. డిసెంబరు 2వ తేదీ వరకూ నామినేషన్లను స్వీకరిచనున్నారు. మొదటి విడత సర్పంచ్ ఎన్నికలకు గడువు ముగియడంతో.. నామినేషన్ల ఉపసంహరణ డిసెంబరు 3వ తేదీ వరకూ చేపట్టనున్నారు. డిసెంబరు 11న మొదటి విడతలో భాగంగా 4,236 గ్రామాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అనంతరం డిసెంబరు 14న రెండో విడత, డిసెంబరు 17న మూడో విడత ఎన్నికలు జరగనున్నాయి.

## ప్రజాప్రతినిధులు నిరంతరం ప్రజల్లో ఉండాలి



**నమస్తే హైదరాబాద్ :** రాజకీయ నాయకులు నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండే వారే నాయకులుగా రాణిస్తారని ఆయన చెప్పారు. ఈమేరకు పార్టీ నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో పార్టీ నాయకులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల్లోనే ఉంటూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పింఛన్ల పంపిణీని పేదల సేవగా భావించాలని నేతలకు తెలిపారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో నాయకుల భాగస్వామ్యం ప్రస్తుతం 25 వేలకు చేరిందని చంద్రబాబు వెల్లడించారు.

# హైకోర్టు కాలనీ రోడ్డు రాత్రి వేళల్లో గేట్లకు తాళం వేయడంతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు

– ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినపత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్ కుమార్ గౌడ్, కాలనీవాసులు








**ఉప్పల్, నవంబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ హైకోర్టు కాలనీ రోడ్డు దారి పై ఉన్న గేట్లకు రాత్రివేళలో తాళాలు వేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కు బిఆర్ఎస్ నేత, మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్ కుమార్ గౌడ్, కాలనీ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు.

ఉప్పల్ హైకోర్టు కాలనీ నుంచి హెచ్ఎంటీనగర్ కు వెళుతున్న రోడ్డు సాయంత్రం ఏడు గంటల నుండి ఉదయం 5 గంటల వరకు గేటుకు తాళం వేసి మూసి ప్రజలను ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యేకు వారు వివరించారు. హెచ్ఎండిఏ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. 2001లో తాను కౌన్సిలర్ గా ఉన్నప్పుడు దేవేందర్ గౌడ్ నాయకత్వంలో ఆ రోడ్డు బండును ఏర్పాటు చేసినట్టు పల్లె రాజ్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే వివరించారు. అనంతరం 2009–10 ప్రాంతంలో అప్పటి ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి హయంలో హెచ్ఎంటి కాలనీకి దారి వేయించారని, హెచ్ఎండిఏ అధికారులు ఆ రోడ్డును మూసివేసినప్పుడు బండారి రాజిరెడ్డి చెరువు తీసుకొని అడ్డును తొలగించారని వారు గుర్తు చేశారు. మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్ కుమార్ గౌడ్, కె.అంజిరెడ్డి, సాయికృష్ణ, పి.వెంకటరెడ్డి, ఎం.శ్రీనివాస్ రెడ్డి, ఎం. కిషోర్ తదితరులు మాట్లాడుతూ ఉప్పల్ హైకోర్టు కాలనీ నుంచి హెచ్ఎంటీనగర్ కు వెళ్లే రహదారిని అభివృద్ధి చేశారని, అయితే కొందరు రాత్రి వేళల్లో మూసివేస్తున్నారని తెలిపారు. దీని వల్ల ఇతర ప్రాంతాల మీదుగా వెళ్లాల్సి వస్తుందన్నారు. ఉప్పల్లో ఉప్పల్లో క్రికెట్ మ్యాచ్ జరిగినప్పుడు నగరానికి వెళ్లడానికి ఈ రోడ్డునే దాదాపు 30 కాలనీవాసుల వినియోగిస్తుంటారని వివరించారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రోడ్డును వేయిస్తానని ప్రభుత్వ నిధులు రాకుంటే రాకుంటే తానే సొంత నిధులతో రోడ్డు వేస్తానని హామీ ఇచ్చినట్లు వారు గుర్తు చేశారు. రోడ్డు తెరిపించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. పూర్తిస్థాయిలో ఈ రోడ్డును వేసి ఆ మార్గానికి బండారి రాజిరెడ్డి మార్గ్ నామకరణం చేయాలని కాలనీవాసులు నిర్ణయించినట్లు ఎమ్మెల్యేకు తెలియజేశారుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీ నేతలు పాల్గొన్నారు.


## రామంతపూర్ లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ





**ఉప్పల్, నవంబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ రామ్ శంకర్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, విశ్వబ్రాహ్మణ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతి చారి గురుస్వామి, పబ్బోజు లత కన్నె స్వామి, కుమారుడు పబ్బోజు నవీన్ గురుస్వామి ల గృహంలో జరిగిన అయ్యప్ప మహా పడిపూజ ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ , రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తవిడబోయిన గిరిబాబు గురుస్వామి, గణేష్ గురు స్వామి, బాలకృష్ణ చారి గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టు.. త్వరలోనే విమాన సర్వీసులు ప్రారంభం



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టు అందుబాటులో రానుంది. మామునూరు విమానాశ్రయం నిర్మాణంపైనా కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. శనివారం ఆయన వరంగల్ జిల్లా అయోధ్యపురం వద్ద రూ.521 కోట్లతో రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (%=ఎచీూ%) నిర్మిస్తున్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులను దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు.

అనంతరం మాట్లాడిన ఆయన.. మామునూరు విమానాశ్రయం నిర్మాణ పనులు త్వరలోనే పూర్తిచేసి.. విమాన సర్వీసులు నడిపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విమానాశ్రయానికి అవసరమైన 280 ఎకరాల భూసేకరణ చేసి అప్పగించినందున.. ఇక నుంచి పనులు మరింత వేగంగా సాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ప్రారంభంలో చిన్న విమానాలను నడుపుతామని, ప్రజల నుంచి వచ్చే స్పందన, ప్రయాణికుల రద్దీని బట్టి భవిష్యత్తులో దూర ప్రాంతాలకు కూడా సర్వీసులను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఇక తెలంగాణ రాష్ట్రానికి కీలక మౌలిక వసతి ప్రాజెక్టుగా నిలవనున్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు వేగవంతం అయ్యాయని తెలిపారు. అత్యాధునికంగా నిర్మిస్తున్న ఈ ఆర్ఎంయూ రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్ఎంయూ నిర్మాణం రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేయబోతోందన్నారు. 2023లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దీనికి శంకుస్థాపన చేయగా.. కేవలం మూడేళ్లలోనే ప్రధాన షెడ్‌తో సహా ప్రాజెక్టు పనులు 75 శాతం పూర్తయ్యాయని తెలిపారు. వచ్చే ఏడాదిలోనే ఈ ఫ్యాక్టరీలో పూర్తిస్థాయిలో ఉత్పత్తిని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈ యూనిట్‌లో ప్రాథమికంగా 16 కోచ్‌ల మెమూ ర్యాక్‌లను తయారు చేయాలని ప్రతిపాదించారు. భవిష్యత్తులో దేశీయ రైల్వే అవసరాలకు అనుగుణంగా అనేక రకాల ఆధునిక కోచ్‌లను కూడా ఇక్కడే తయారుచేస్తామని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణలో తయారీ రంగం బలోపేతం అవుతుందని స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇక పత్తి దిగుబడి ఎంత వచ్చినా.. రైతులు పండించిన పంట మొత్తాన్ని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. దీనికోసం వ్యవసాయ శాఖ అధికారి నుంచి ఎంత దిగుబడి వచ్చిందనే అంశంపై లేఖ ఇవ్వాల్సి ఉంటుందని, తేమ శాతం గురించి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. జాతరలకు జాతీయ హోదా కల్పించడం దేశవ్యాప్తంగా ఎక్కడా అమలులో లేదని అయినప్పటికీ మేడారం జాతర నిర్వహణ కోసం అవసరమైతే నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు.

## 2027 కుంభమేళా కోసం చెట్లని నరికివెయ్యడం దారుణం

**నమస్తే హైదరాబాద్ :**2027 కుంభమేళా కోసం మహారాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ. 3,700 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా సాధువులు, సంతుల బస కోసం తపోవన్ ప్రాంతంలో 'సాధుగ్రామ్' నిర్మించనున్నారు. దీని కోసమే పాత, దృఢమైన దేశీయ వృక్షాలను తొలగించాలని నగరపాలక సంస్థ నిర్ణయించింది. ఈ పనులను ఉత్తరప్రదేశ్‌లో జరిగిన కుంభమేళాకు దీటుగా చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.అయితే, ఈ నిర్ణయంపై స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. శుక్రవారం నటుడు సాయాజీ షిండే స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి, నిరసనకారులకు తన మద్దతు తెలిపారు. ఇప్పటికే దాదాపు

4లో

# రాష్ట్రాల్లో ఈసీ చేపట్టిన సవరణను స్వాగతిస్తున్నామని వెల్లడి



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని తెలుగుదేశం పార్టీ విజ్ఞప్తి చేసింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడాన్ని స్వాగతిస్తున్నామని, ఇదే తరహాలో ఏపీలోనూ ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు స్పష్టం చేశారు.సోమవారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో, ఆదివారం ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరించాలని ఈ సమావేశంలో ప్రభుత్వం అన్ని పార్టీలను కోరింది. అయితే, ఇదే సమావేశంలో ప్రతిపక్షాలు ఓటర్ల జాబితా సవరణపై ఉన్న ఆందోళనలపై పార్లమెంటులో చర్చ జరగాలని పట్టుబట్టాయి.ఈ నేపథ్యంలో ఎన్డీయే మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ తరఫున లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. ఏపీలో ఓటర్ల జాబితా సవరణ ఆవశ్యకతను నొక్కిచెప్పారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అఖిలపక్ష సమావేశంలో తాము పలు కీలక అంశాలను లేవనెత్తినట్లు తెలిపారు. ముఖ్యంగా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాల పంపిణీ అంశంపై ఈ సమావేశాల్లో సమగ్ర చర్చ జరగాలని కోరినట్టు వివరించారు. ఈ వివాదం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతోందని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.అలాగే, కేంద్ర ప్రభుత్వ పథకమైన జల్ జీవన్ మిషన్ గురించి కూడా ప్రస్తావించినట్లు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు. ఈ పథకం అమలు విధానం, దాని ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు చేకూరే ప్రయోజనాలపై స్పష్టత కోసం పార్లమెంటులో చర్చ జరపాలని కోరినట్లు చెప్పారు. దీనివల్ల పథకం అమలులో పారదర్శకత వస్తుందని, రాష్ట్రానికి దక్కాల్సిన ప్రయోజనాలు పూర్తిగా అందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఇదిలా ఉండగా, ఓటర్ల జాబితాలో పేర్లను సరిచూసుకునేందుకు వీలుగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో %యా×=% షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం మరో వారం పాటు పొడిగించింది. రాబోయే ఎన్నికల నాటికి ఓటర్ల జాబితాలను మరింత కచ్చితంగా, సమగ్రంగా తీర్చిదిద్దేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అండమాన్ నికోబార్ దీవులు, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. తాజా షెడ్యూల్ ప్రకారం, గణన ప్రక్రియను డిసెంబర్ 11 వరకు పొడిగించారు. ముసాయిదా ఓటర్ల జాబితాను డిసెంబర్ 16న ప్రచురించి, 2026 జనవరి 15 వరకు అభ్యంతరాలు, చేర్పులకు అవకాశం కల్పిస్తారు. తదుపరి దశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా ఈ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టే అవకాశం ఉంది.

# ‘మమ్మల్ని ఎదుర్కోలేక పిల్లల వెనుక దాక్కున్నారా?’: పాక్ పరువు తీసిన భారత్



యూకేలోని ప్రముఖ ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో జరగాల్సిన చర్చ నుంచి భారత అధికారులు చివరి నిమిషంలో వెనుదిరిగారంటూ పాకిస్థాన్ చేసిన తప్పుడు ప్రచారాన్ని భారత్ దీటుగా తిప్పికొట్టింది. అసలు వాస్తవాలను భారత సీనియర్ న్యాయవాది సాయి దీపక్ వెల్లడించడంతో.. చర్చలో పాల్గొనకుండా వెనుదిరిగింది పాకిస్థాన్ బృందమేనని స్పష్టం అయింది. భారత్-పాక్ అధికారుల మధ్య గురువారం నాడు ఈ చర్చ జరగాల్సి ఉండగా.. భారత్ తరఫున మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం.నరవాణే, సుబ్రమణియన్ స్వామి, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్‌లు మొదట పాల్గొనాల్సి ఉంది. అలాగే పాకిస్థాన్ నుంచి ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ సహా పలువురు ప్రముఖులు హాజరుకావాల్సి ఉంది.

అసలేం జరిగిందంటే..?

కానీ భారత్ బృందం చివరి నిమిషంలో వైదొలగాలని నిర్ణయించుకుందని యూనియన్ నిర్వాహకులు చెప్పారంటూ యూకేలోని పాక్ రాయబార కార్యాలయం తప్పుడు ప్రచారానికి తెరలేపింది. పాక్ బృందం లండన్‌లోనే సమావేశానికి సిద్ధంగా ఉన్నా.. భారత్ పాల్గొనడం లేదని ఎక్స్ వేదికగా రాసుకొచ్చింది. తీతే పాక్ అబద్ధపు ప్రచారాన్ని సీనియర్ న్యాయవాది సాయి దీపక్ బలంగా తిప్పికొట్టారు. స్వామి, నరవాణే కొన్ని కారణాల వల్ల యూకేకు రాలేకపోవడంతో.. తాను ప్రత్యామ్నాయ బృందాన్ని ఏర్పాటు చేసుకొని చర్చకు సిద్ధంగా యూకేకు వెళ్లినట్లు దీపక్ తెలిపారు.

అయితే చర్చకు కేవలం కొన్ని గంటల ముందు యూనియన్ అధికారులు తనకు కాల్ చేసి.. పాక్ తరఫున హాజరు అవ్వాల్సిన బృందం అసలు యూకేకు రాలేదని వెల్లడించారని అన్నారు. దీంతో చర్చ రద్దు కావడం తనకు ఆగ్రహం తెప్పించిందని తెలిపారు. తమను ఎదుర్కోలేకనే పాక్ బృందం చర్చకు భయపడి వెనుదిరిగిందని వివరించారు.

చిన్న పిల్లల వెనుక దాక్కొని..

ఇది “పిల్లల వెనక దాక్కున్నట్లుగా” ఉందని సాయి దీపక్ తీవ్రంగా ఎద్దేవా చేశారు. పాక్ బృందం ఇప్పటికీ ఆక్స్‌ఫర్డ్‌లోనే ఉంటే.. తమతో చర్చకు రావాలని ఆయన బహిరంగ సవాల్ విసిరారు. దీంతో పాకిస్థాన్ చేసిన ఆరోపణలు అవాస్తవాలు అని స్పష్టం అయింది. కానీ దీనిపై అటు యూకే కానీ ఇటు పాక్ కానీ స్పందించలేదు.

# ఎట్టకేలకు ఏపీలో ఆ ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం

**నమస్తే హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల హడావుడి మొదలైంది. తెలంగాణలో మొన్నటి వరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహించగా.. ఇప్పుడు స్థానిక పోరు షురూ అయ్యింది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం హీటెక్కింది. తెలంగాణలో అంటే సర్పంచ్ ఎన్నికలు ఉన్నాయి. మరి ఏపీలో ఏం ఎన్నికలు ఉన్నాయి అని ఆలోచిస్తున్నారా.. ఆంధ్రప్రదేశ్‌లో కూడా కీలక ఎన్నికలు నిర్వహించబోతున్నారు. పైగా 15 సంవత్సరాల నిరీక్షణ తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో.. పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొని ఉంది.



ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 15 ఏండ్ల నిరీక్షణ తర్వాత ఫార్మసీ కౌన్సిల్‌కు ఈ సంవత్సరం ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ వ్యాప్తంగా ఉన్న లక్ష మంది ఫార్మసిస్టులు ఈ ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు. ఫార్మసీ కౌన్సిల్‌కు ఉమ్మడి రాష్ట్రంలో జరిగినవే చివరి ఎన్నికలు. ఏపీ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత.. రాజకీయ జోక్యం, కోర్టు కేసులు, వల్ల రాష్ట్ర విభజన తర్వాత ఎన్నికలు నిలిచిపోయాయి. ఈక్రమంలో గత కొంత కాలంగాప్రభుత్వ ఫార్మసిస్టు అసోసియేషన్, ఇతర సంఘాలు ఎన్నికలు నిర్వహించాలని పోరాటాలు చేస్తున్నాయి. ఫలితంగా ప్రభుత్వం ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఎన్నికల్లో 60 వేల మంది ఫార్మసిస్టులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

డిసెంబర్ 4వ తేదీ నుంచి ఓటర్లకు.. పోస్టల్ బ్యాలెట్ పత్రాలను.. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపుతారు. ఫార్మసిస్టులు తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసి, డిసెంబర్ 24వ తేదీ నాటికి ఎన్నికల నిర్వహణ కమిటీకి వాటిని తిరిగి పంపించాలి. డిసెంబర్ 26, లేదా 27 తేదీల్లో ఓట్లను లెక్కిస్తారు. అత్యధిక ఓట్లు సాధించిన ఆరుగురిని సభ్యులుగా ఎన్నుకుంటారు. ఫార్మసీ కౌన్సిల్ లో మొత్తం 15 మంది సభ్యులు ఉంటారు. వీరిలో ఆరుగురిని ఎన్నుకుంటే.. మరో ఐదుగురిని ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. వీరితో పాటు డీఎంఈ, డీహెచ్, ప్రభుత్వ అనలిస్ట్, డ్రగ్స్ డీజీలు ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉంటారు. ఈ 15 మంది సభ్యులు కలిసి ఫార్మసీ కౌన్సిల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకుంటారు.

ఇంతకాలం ఫార్మసీ కౌన్సిల్ కార్యకలాపాలన్నీ.. కౌన్సిల్ రిజిస్ట్రార్ ద్వారానే నిర్వహించారు. దీనివల్ల ఫార్మసీ రంగంలో అనేక అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొత్త కౌన్సిల్ ఏర్పడితే పరిపాలన మెరుగుపడుతుందని ఫార్మసిస్టులు ఆశిస్తున్నారు. ఎన్నికల కోసం పోరాడిన ‘రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ ప్యానెల్’ కొందరు అభ్యర్థులను బరిలోకి దించింది. ఈ ఎన్నికలు ఫార్మసీ రంగంలో పారదర్శకతను, మెరుగైన పాలనను తీసుకువస్తాయని ఫార్మసిస్టులు ఆశిస్తున్నారు.

# సోనియా, రాహుల్ గాంధీలపై ఎఫ్ఐఆర్ నమోదు



**నమస్తే హైదరాబాద్ :** కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వీరితో పాటు మరి కొందరుకాంగ్రెస్ నేతలపై కూడా ఎఫ్ఐఆర్ నమోదైంది. నేషనల్ హెరాల్డ్ కేసులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై నేరపూరిత కుట్ర అభియోగాలు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. నిందితుల్లో సోనియా, రాహుల్ గాంధీతో పాటు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడా ఉన్నారు. అంతేకాకుండా యంగ్ ఇండియా సంస్థ, డోటెక్స్ మెర్చండైజ్ లిమిటెడ్, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) తదితర సంస్థలతో పాటు డోటెక్స్ ప్రోమోటర్ సునిల్ భండారిపై కూడా ఎఫ్ఐఆర్‌లో అభియోగాలు మోపారు. నిందితులపై నేరపూరిత కుట్ర, మోసం, ఆస్తుల దుర్వినియోగం మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. కాగా, ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి.. ఈడీ పీఎమ్ఎల్ఏ చట్టంలోని సెక్షన్ 66(2) ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించినట్లు అధికారులు తెలిపారు. నిందితులందరూ కుట్రపూరితంగా కేవలం రూ. 50 లక్షలు మాత్రమే చెల్లించి.. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ. 2వేల కోట్ల విలువైన ఆసులపై అధికారాన్ని పొందారని ఈడీ ఆరోపించింది. అయితే నిందితుల్లో మోతీలాల్ వోరా 2020లో మృతిచెందారు, ఆస్కార్ ఫెర్నాండెజ్ 2021లో మరణించిన విషయం తెలిసిందే. కాగా, అసోసియేటెడ్ జర్నలిస్ట్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన నేషనల్ హెరాల్డ్ పత్రికను.. కాంగ్రెస్ పార్టీ రూ. 90 కోట్ల లోన్ అందించి దాని ఆస్తుల్ని ఆధీనంలోకి తీసుకుంది. అయితే రాహుల్, సోనియాకు మెజార్టీ వాటా ఉన్న యంగ్ ఇండియా.. కేవలం రూ. 50 లక్షలు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి చెల్లించి ఏజేఎల్‌ను సొంతం చేసుకొన్నట్లు ఛార్జిషీట్‌లో ఈడీ ఆరోపించింది. అంతేకాకుండా వివిధ మార్గాల ద్వారా అక్రమార్జనకు పాల్పడ్డారని పేర్కొంది.ఇప్పటికే నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ చార్జిషీటు దాఖలు చేసింది. దీన్ని పరిగణనలోకి తీసుకునే విషయంపై నిర్ణయాన్ని ఢిల్లీ కోర్టు.. డిసెంబర్ 16కు వాయిదా వేసింది. ఏజేఎల్‌కు చెందిన సుమారు రూ. 2 వేల కోట్లు విలువైన ఆస్తుల్ని.. నిందితులు తమ హస్తగతం చేసుకున్నారని ఈడీ ఆరోపిస్తుండగా.. తమపై రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ఈ కేసు నమోదు చేశారని నిందితులు వాదిస్తున్నారు. ఏజేఎల్‌ను యంగ్ ఇండియన్ సంస్థ విలీనం చేసుకోవడం.. నేషనల్ హెరాల్డ్ సంస్థను పునరుద్ధరించేందుకేనని చెబుతున్నారు. అంతేకాకుండా, ఈడీ.. బీజేపీ కూటమి పార్టనర్ అని ఆరోపణలు గుప్పిస్తున్నారు. కాగా, నేషనల్ హెరాల్డ్ వ్యవహారాల్లో అవకతవకలు జరిగాయని బీజేపీ నేత సుబ్రమణ్యా స్వామి 2014 జూన్‌లో ప్రైవేటు కంప్లైంట్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

# నేటి నుంచి పార్లమెంటు శీతాకాల సమావేశాలు

**నమస్తే హైదరాబాద్ :** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. రేపట్నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు కొనసాగనున్నాయి. అయితే ఈసారి కేవలం 15 సిట్టింగ్‌లు రోజులు మాత్రమే.. పార్లమెంటు సమావేశాలు నిర్వహించడంపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రభుత్వం పార్లమెంట్‌ను నియంత్రించాలని చూస్తోందంటూ కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ అఖిలపక్ష సమావేశంలో తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓటర్ల జాబితాల భద్రత, ఢిల్లీ పేలుడు, విదేశాంగ విధానాలు, ఆర్థిక పర్యావరణ భద్రత వంటి కీలక అంశాలపై చర్చకు ఈ సమావేశంలో ప్రతిపక్షాలు.. డిమాండ్ చేశాయి. మరోవైపు సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాల సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం కోరింది.

ఈ సమావేశాల్లో 14 బిల్లులను ప్రవేశపెట్టేందుకు నరేంద్ర మోదీ సర్కార్ సిద్ధం అవుతోంది. వీటిలో అణుశక్తి రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పెంచే అణుశక్తి బిల్లు 2025, ఉన్నత విద్యలో పర్యవేక్షణ కోసం ఉన్నత విద్యా కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు 2025 వంటి కీలక బిల్లులు ఉన్నాయి. ఈ స్వల్పకాలిక సమావేశాలు.. శాసనపరమైన ఆశయాలు, రాజకీయ ఘర్షణల మధ్య ఉత్కంఠగా సాగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఒంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు.. అధ్యక్షతన జరిగిన ఈ అఖిలపక్ష సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, అర్జున్ రామ్ మేఘవాల్ సహా పలువురు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున జైరామ్ రమేష్, గౌరవ్ గొగోయ్, ఆర్జేడీ నుంచి మనోజ్ ఝా వంటి నేతలు హాజరయ్యారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటన, ఓటర్ల జాబితా సమగ్ర సవరణలకు సంబంధించిన వాటిపై చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

భారతదేశ విదేశాంగ విధానం ఇతర దేశాల ప్రభావంతో రూపొందించబడుతోందనే ఆందోళనలపై చర్చించాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. దేశవ్యాప్తంగా పెరుగుతున్న వాయు కాలుష్యం దృష్ట్యా ఆరోగ్య భద్రతపై చర్చించాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయి. దేశ ఆర్థిక పరిస్థితిపై ఈ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చర్చించాలని డిమాండ్ చేస్తున్నాయి.

కాంగ్రెస్ తీవ్ర విమర్శలు

ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాలు కేవలం 15 రోజులకే పరిమితం చేయడంపై కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బహుశా అత్యంత తక్కువ కాలం జరిగే శీతాకాల సమావేశాలు ఇవే కావచ్చని ఎద్దేవా చేశారు. ఇలా చేసి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటును అడ్డుకోవాలని చూస్తున్నట్లు కనిపిస్తోందని ఆరోపించారు.



భారత ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని నాశనం చేయాలని చూస్తున్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ వైఖరిపై విపక్షాలన్నీ ఏకతాటిపై ఉండి ఖండిస్తున్నాయని గౌరవ్ గొగోయ్ తెలిపారు.

ప్రభుత్వ అజెండా: 14 బిల్లులు

ప్రతిపక్షాల నుంచి ఎంత ప్రతిఘటన ఎదురైనా.. ఈ స్వల్పకాల సమావేశాల్లోనే పలు కీలక బిల్లులను ఆమోదింపజేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సెషన్‌లో ప్రవేశపెట్టబోయే ప్రధానమైన బిల్లులను కూడా ఇప్పటికే తెలిపింది.

అణుశక్తి బిల్లు, 2025


అణుశక్తి వినియోగాన్ని నియంత్రిస్తూనే.. అణు రంగంలో ప్రైవేట్ రంగానికి భాగస్వామ్యం కల్పించడం దీని లక్ష్యం.

ఉన్నత విద్యా కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు 2025

దేశంలోని యూనివర్సిటీలకు స్వయంప్రతిపత్తిని ప్రోత్సహించడం.. పారదర్శక గుర్తింపు విధానాలు, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి బలమైన నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయడం దీని ఉద్దేశం.ఇతర ముఖ్య బిల్లులుజన విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు.. దివాలా, బ్యాంక్రప్టసీ కోడ్ (సవరణ) బిల్లు.. కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లు.. బీమా చట్టాల (సవరణ) బిల్లు, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు వంటివి కూడా కేంద్ర ప్రభుత్వ అజెండాలో ఉన్నాయి. ఈ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చర్చలు నిర్మాణాత్మకంగా, ఎలాంటి అంతరాయాలు లేకుండా జరిగేలా నేతలు సహకరించాలని.. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు విజ్ఞప్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో పనిచేయడం దేశానికి ప్రయోజనకరమని కోరారు.

---

ఏడు లక్షల మొక్కలు నాటిన సాయాజీ షిండే, ప్రభుత్వ మొక్కల పెంపకం కార్యక్రమాలను గతంలోనూ ప్రశ్నించారు. చెట్లను నరికేస్తున్న ప్రాంతానికి ‘తపోవనం’ అని పేరు ఉండటం గమనార్హం. ఇలాంటి పవిత్ర ప్రదేశంలోనే చెట్లను కూల్చడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ వివాదంలో నగరపాలక సంస్థ తీరుపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సాధుగ్రామ్ నిర్మించ తలపెట్టిన ప్రాంతం ‘నో-డెవలప్‌మెంట్ జోన్’ పరిధిలోకి వస్తుందని, అభివృద్ధి ప్రణాళికలో మార్పులు చేయకుండానే పనులు చేపట్టారని ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా, నరకడానికి గుర్తించిన చెట్లలో కొన్నింటిని గతంలో నగరపాలక సంస్థే నాటినట్లు నిరసనకారులు ఆధారాలతో సహా బయటపెట్టారు.



# డ్వాక్రా మహిళలకు కొత్త బాధ్యతలు.. కాంట్రాక్టర్ల స్థానంలో

**నమస్తే హైదరాబాద్ :** మహిళా సాధికారతే ధ్యేయంగా.. మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలు , డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది. ఈ డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తూ.. ఆర్థిక అవసరాలను తీరుస్తోంది. అలాగే వారికి స్వయం ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తోంది. తాజాగా ఏపీ ప్రభుత్వం మరో వినూత్న ఆలోచన చేస్తోంది. డ్వాక్రా మహిళలకు మరిన్ని బాధ్యతలు అప్పగించటంతో పాటుగా వారికి మరిన్ని అవకాశాలు కల్పించాలని నిర్ణయించింది. ఈ ఆలోచన ఇప్పటికే కార్యరూపం దాల్చి పైలెట్ ప్రాజెక్టు కూడా అమలవుతోంది. త్వరలోనే ఈ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలనే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉంది.ఇక అసలు విషయంలోకి వస్తే..

ప్రభుత్వ ఆధ్వర్యంలో అనేక విద్యా సంస్థలు నడుస్తుంటాయనే సంగతి తెలిసిందే. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్స్ అంటూ రకరకాలు. వీటితో పాటుగా అంగన్వాడీలను సైతం ప్రభుత్వం నిర్వహిస్తూ వస్తోంది. ఈ కేంద్రాల ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, హాస్టళ్లలో విద్యార్థులతో పాటుగా అంగన్వాడీలలో చిన్నారులకు, గర్భిణులు, బాలింత మహిళలకు పోషకాహారం అందిస్తున్నారు. అయితే వీటికి కావాల్సిన కూరగాయలు, ఆకుకూరలను కాంట్రాక్టర్లు అందిస్తుంటారు. ఆ తర్వాత ప్రభుత్వం వారికి బిల్లులు చెల్లిస్తూ వస్తోంది. అయితే ఈ విధానంలో డ్వాక్రా మహిళల భాగస్వామ్యం తీసుకురావాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.

జిల్లాలోని డ్వాక్రా మహిళల సహకారంతో.. కూరగాయల సాగు చేపట్టి.. పంట ఉత్పత్తులను ప్రభుత్వ విద్యాసంస్థలకు సరఫరా చేయించాలనేదే ప్రణాళిక. మొత్తంగా చెప్పాలంటే కాంట్రాక్టర్ల పాత్రను ఇకపై డ్వాక్రా మహిళలు పోషించాల్సి ఉంటుందన్న మాట. విజయనగరం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ విధానం ఇప్పటికే ప్రారంభమైంది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానం అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ విధానం అమల్లోకి వస్తే వచ్చే రోజుల్లో డీఆర్డీఏ పర్యవేక్షణలో.. డ్వాక్రా మహిళా సంఘాలు.. కూరగాయలు సాగు చేసి వాటిని ప్రభుత్వ సంస్థలకు విక్రయించనున్నాయి.

మరోవైపు విజయనగరం జిల్లాలో 27 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు.. ఇప్పటికే ఈ



విధానం కింద పనిచేస్తున్నాయి. ఈ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ కింద 32,100 ఫార్మర్ ప్రొడ్యూసర్ గ్రూప్స్ ఉన్నాయి. ఈ గ్రూపులకు అధికారులు కూరగాయల సాగుపై మెలకువలు నేర్పించారు. అది కూడా సేంద్రీయ సాగు పద్ధతులను ప్రోత్సహిస్తున్నారు. వీటి ద్వారా డ్వాక్రా మహిళా సంఘాలకు ఎక్కువ ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయని అధికారులు చెప్తున్నారు.

మహిళా సంఘాలు వివిధ పంటలను ఉత్పత్తి చేసి రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు సరఫరా చేస్తాయి, తరువాత వాటిని విద్యా సంస్థలకు పంపిణీ చేస్తారు. ఇందుకోసం అధికారులు గోడౌన్లు కూడా ఏర్పాటు చేయనున్నారు. విజయనగరం, తెర్లాం. దత్తిరాజేరులలో గోడౌన్లు ఉన్నాయి. మరి కొన్ని ప్రాంతాలలో భూసేకరణ చేపట్టారు. మరోవైపు ఈ విధానాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం గోడౌన్ల నిర్మాణంపా రాయితీలు, మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు అందిస్తోందని వివరిస్తున్నారు.



# ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం, నలుగురు మృతి

**నమస్తే హైదరాబాద్ :** దేశ రాజధాని ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దక్షిణ ఢిల్లీలోని టిగ్రీ ఎక్స్‌టెన్షన్ ప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగిన ఈ దుర్ఘటనలో అన్నాచెల్లెలు సహా నలుగురు ప్రాణాలు కోల్పోగా, మరో మహిళ గాయపడింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాలుగంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న బూట్ల దుకాణంలో శనివారం సాయంత్రం 6:24 గంటలకు మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, అప్పటికే భవనం మొత్తం మంటల్లో చిక్కుకుంది. బూట్ల దుకాణంలో మొదలైన మంటలు వేగంగా పై అంతస్తులకు వ్యాపించినట్లు అధికారులు భావిస్తున్నారు.ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు మహిళలను పోలీసులు రక్షించి ఆసుపత్రికి తరలించగా, వారిలో ఒకరు చికిత్స పొందుతూ మరణించారు. మృతులను భవన యజమాని సతేందర్ అలియాస్ జిమ్మీ (38), అతని సోదరి అనిత (40)గా గుర్తించారు. మరో ఇద్దరి వివరాలు తెలియాల్సి ఉంది. గాయపడిన మమత (40) అనే మహిళ 25 శాతం కాలిన గాయాలతో చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మంటలకు గల కారణాలను నిర్ధారించేందుకు క్రైమ్, ఫోరెన్సిక్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరిస్తున్నాయి.

# రైతుల సమస్యలపై పార్లమెంటులో గట్టిగా పోరాడాలని ఎంపీలకు జగన్ సూచన



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభంతో పాటు, ఆంధ్రప్రదేశ్ హక్కుల సాధన కోసం పార్లమెంటులో గట్టిగా పోరాడాలని వైసీపీ అధినేత జగన్ పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. సోమవారం నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎంపీలతో సమావేశమయ్యారు. తుఫాను నష్టంతో పాటు, పంటలకు కనీస మద్దతు ధర  లభించకపోవడంతో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, ఈ అంశాలపైనే ప్రధానంగా దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు.'మొంథా' తుపాను కారణంగా కోస్తా జిల్లాల్లో లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, సర్వం కోల్పోయిన రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవడంలో విఫలమయ్యాయని జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో తమ ప్రభుత్వం ఆర్బీకేల ద్వారా నేరుగా పంటలను కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించిందని, ఇప్పుడు ఆ వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో రైతులు దళారుల చేతుల్లో నలిగిపోతున్నారని ఆవేదన చెందారు. వరి, మొక్కజొన్న, మినుములు, పత్తి, కంది, అరటి, మిర్చి, మామిడి వంటి అన్ని ప్రధాన పంటలకు మద్దతు ధర పడిపోయిందని, దీనివల్ల రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని తెలిపారు. పార్లమెంటులో ఈ అంశాన్ని ప్రస్తావించి, రైతులకు తక్షణమే అత్యవసర సహాయ నిధులతో పాటు, మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించేలా ఒత్తిడి తీసుకురావాలని ఆదేశించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు ప్రీమియం భారం లేకుండా ఉచిత పంటల బీమా అందించామని, ఇప్పుడు ఆ పథకాన్ని నిలిపివేయడంతో ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జగన్ విమర్శించారు. ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందడం లేదని, ఈ-క్రాప్ నమోదును నిలిపివేయడంతో పరిహారం పొందేందుకు కూడా రైతులు అనర్హులుగా మారుతున్నారని అన్నారు. మిర్చి రైతులకు ఆర్థిక సాయం చేస్తామని చెప్పి మోసం చేశారని, మామిడి రైతులను కూడా ప్రభుత్వం గాలికొదిలేసిందని ఆరోపించారుఇదే సమయంలో, రాష్ట్రవ్యాప్తంగా 18.63 లక్షలతో సహా మొత్తం లక్షల ఉపాధి హామీ జాబ్ కార్డులను రద్దు చేయడంపై జగన్ మండిపడ్డారు. దీనివల్ల గ్రామీణ కుటుంబాలు జీవనోపాధి కోల్పోతున్నాయని, వెంటనే అర్హులైన వారి కార్డులను పునరుద్ధరించి, పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేయాలని ఎంపీలకు సూచించారు.విశాఖ స్టీల్ ప్లాంటును ముక్కలు చేసి ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్లాంటుకు సొంత గనులు కేటాయించి, వేలాది మంది కార్మికుల జీవితాలను కాపాడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, రాజకీయ కక్ష సాధింపులు పెరిగిపోయాయని, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయని ఆరోపించారు. రాష్ట్రానికి రావలసిన నిధులు, ఉపాధి కల్పన, హక్కుల పరిరక్షణ కోసం పార్లమెంటు వేదికగా గట్టిగా పోరాడాలని జగన్ తన ఎంపీలకు స్పష్టం చేశారు.

# ఏపీలోనూ ఓటరు జాబితా భారీ శుభ్రత.. ఎంపీ లావు శ్రీకృష్ణ డిమాండ్

**నమస్తే హైదరాబాద్ :** నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (%ూ×=%) కార్యక్రమాన్ని హర్షిస్తూ ముందుకు వచ్చారు. ఈ రివిజన్ ద్వారా ఓటరు జాబితాలోని లొసుగులను సరిచేసి నిజమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం ఎంతో ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా ఈ ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌ను మాత్రం ఎందుకు మినహాయిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల ముందు ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో లావు శ్రీకృష్ణ పాల్గొన్నారు. అక్కడే ఆయన ఏపీలో కూడా %ూ×=% కార్యక్రమాన్ని తక్షణమే చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. ఓటరు జాబితా శుభ్రతతో పాటు పలు రాష్ట్ర ప్రత్యేక సమస్యలను కూడా ఆయన ఈ సమావేశంలో ప్రస్తావించారు. ఆక్వా రైతులు, కాటన్ రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం, జీఎస్టీ సమస్యలు, పోలవరం ప్రాజెక్టు జాప్యం వంటి ముఖ్యమైన ఏడు అంశాలపై పార్లమెంటులో ప్రత్యేక చర్చ జరపాలని లావు శ్రీకృష్ణ డిమాండ్ చేశారు. ఈ అంశాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, రైతాంగ జీవనోపాధిని నేరుగా ప్రభావితం చేస్తున్నాయని ఆయన గట్టిగా వాదించారు. మీడియాతో మాట్లాడిన లావు శ్రీకృష్ణదేవరాయలు, ఓటరు జాబితా శుద్ధి కోసం ఏపీలో %ూ×=% తప్పనిసరిగా



అమలు చేయాల్సిన అవసరం ఉందని మరోసారి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిజాయితీగా జరగాలంటే ఈ రివిజన్ కీలకమని ఆయన దృఢంగా చెప్పారు.

# ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియ లేదు.. బీసీఎఫ్ ఐజీ అశోక్ యాదవ్



శ్రీనగర్: ఆపరేషన్ సిందూర్  కొనసాగుతోందని, పాకిస్థాన్ ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడినా తీవ్రస్థాయిలో సమాధానమిస్తామని సరిహద్దు భద్రతా దళం ఇన్‌స్పెక్టర్ జనరల్ అశోక్ యాదవ్ తెలిపారు. శ్రీనగర్‌లో ఆదివారంనాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎల్‌ఓసీ వెంబడి పలు లాంచింగ్ ప్యాడ్లు, ఫార్వార్డ్ లొకేషన్లను ధ్వంసం చేశామని, అయితే కొన్ని యథాతథంగా ఉన్నాయని చెప్పారు. ఉగ్రవాదులు ఇప్పటికీ అక్కడ ఉన్నట్టు చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆర్మీ, సరిహద్దు భద్రతా దళాలు పాకిస్థాన్‌లోని అనేక లాంచింగ్ ప్యాడ్లు, ఫార్వార్డ్ లొకేషన్లపై విరుచుకుపడి ధ్వంసం చేశాయి. అయితే కొన్ని మాత్రం ఎల్‌ఓసీ వెంబడి అలాగే ఉన్నాయి. కొందరు ఉగ్రవాదులు అక్కడ సంచారం సాగిస్తున్నారు. అయితే ఉగ్రవాదులు ఎలాంటి చొరబాటు యత్నాలు చేసినా వాటిని తిప్పికొడతాం. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు, పాకిస్థాన్ ఎలాటి దుస్సాహసానికి పాల్పడినా చాలా తీవ్రమైన స్పందన ఉంటుంది' అని అశోక్ యాదవ్ తెలిపారు. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులను పాక్ ముష్కరులు అత్యంత దారుణంగా చంపారు. ఇందుకు ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో విరుచుకుపడింది. ఎల్‌ఓసీ వెంబడి ఉగ్రశిబిరాలను నేలమట్టం చేసింది. పాక్ లోపలకు దూసుకువెళ్లి మరీ ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది.

# అంధుల మహిళా క్రికెట్ జట్టు విజయం చరిత్రలో నిలిచిపోతుందన్న ప్రధాని



భారత క్రీడా రంగానికి గడిచిన నెల ఒక సూపర్ హిట్ నెలగా నిలిచిపోయిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 128వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడుతూ.. పలు అంతర్జాతీయ క్రీడా పోటీలలో భారత క్రీడాకారులు సాధించిన అద్భుత విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. క్రికెట్ నుంచి కబడ్డీ, బాక్సింగ్ వరకు వివిధ రంగాల్లో మన అథ్లెట్లు దేశానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు.ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, "భారత క్రీడా రంగం పరంగా ఈ నెల ఒక సూపర్ హిట్‌గా నిలిచింది. ఐసీసీ మహిళల ప్రపంచ కప్ గెలవడంతో ఈ నెల ప్రారంభమైంది. ఆ తర్వాత కూడా క్రీడా మైదానాల్లో మన వాళ్ల జోరు కొనసాగింది. కొద్ది రోజుల క్రితం టోక్యోలో జరిగిన డెఫ్లింపిక్స్‌లో భారత క్రీడాకారులు 20 పతకాలు సాధించి, ఇప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు" అని తెలిపారు.అంతేకాకుండా, భారత మహిళా కబడ్డీ జట్టు ప్రపంచ కప్‌ను కైవసం చేసుకోవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. టోర్నమెంట్ ఆరంభం నుంచి చివరి వరకు ఆధిపత్యం ప్రదర్శించిన మన అమ్మాయిలు, గ్రూప్ స్టేజ్‌లోని అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించారు. సెమీ-ఫైనల్‌లో ఇరాన్‌పై 33%-%21 స్కోరుతో గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లారు. తుదిపోరులో చైనీస్ తైపీ జట్టును 35%-%28 తేడాతో ఓడించి విశ్వవిజేతగా నిలిచారు. "మన మహిళా క్రీడాకారులు కబడ్డీ ప్రపంచ కప్ గెలిచి చరిత్ర సృష్టించారు. టోర్నమెంట్ అంతటా వారి అద్భుతమైన ప్రదర్శన ప్రతి భారతీయుడి హృదయాన్ని గెలుచుకుంది" అని మోదీ పేర్కొన్నారు.ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, గ్రేటర్ నోయిడాలో జరిగిన వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లోనూ భారత బాక్సర్లు పతకాల పంట పండించారు. ఈ టోర్నమెంట్‌లో మన క్రీడాకారులు మొత్తం 20 పతకాలు సాధించారు. ఇందులో తొమ్మిది స్వర్ణాలు, ఆరు రజతాలు, ఐదు కాంస్య పతకాలు ఉన్నాయి.అయితే, ఈ విజయాలన్నింటిలోనూ అంధుల మహిళా క్రికెట్ జట్టు సాధించిన ప్రపంచ కప్ విజయం అత్యంత ప్రత్యేకమైనదని ప్రధాని మోదీ అభివర్ణించారు. టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా నిలిచి కప్ గెలవడం వారి అసామాన్య ప్రతిభకు నిదర్శనమని అన్నారు. ఈ విజయం తర్వాత తాను జట్టు సభ్యులను తన నివాసంలో కలుసుకున్నానని ఆయన గుర్తుచేసుకున్నారు."మిత్రులారా, వీటన్నింటికన్నా ఎక్కువగా మన మహిళల అంధుల క్రికెట్ జట్టు ప్రపంచ కప్ గెలవడంపై చర్చ జరుగుతోంది. విశేషమేమిటంటే, ఈ టోర్నమెంట్‌లో మన జట్టు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా గెలిచింది. ఈ జట్టులోని ప్రతి క్రీడాకారిణిని చూసి దేశ ప్రజలు గర్విస్తున్నారు. కేవలం రెండు రోజుల క్రితమే నేను ఈ జట్టును ప్రధానమంత్రి నివాసంలో కలిశాను. నిజంగా, ఈ జట్టు ధైర్యం, పట్టుదల మనకు ఎంతో నేర్పుతాయి. మన క్రీడా చరిత్రలోని గొప్ప విజయాలలో ఇదొకటి. ఇది ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని ప్రధాని మోదీ భావోద్వేగంగా ప్రసంగించారు. ఈ విజయాలు భారత క్రీడాకారుల అంకితభావానికి, కఠోర శ్రమకు నిదర్శనమని ఆయన కొనియాడారు.



# వేలమంది కార్మికులు, రూ.1800 కోట్ల ఖర్చు, 5 ఏళ్ల సమయం

**నమస్తే హైదరాబాద్ :**హిందువుల 500 ఏళ్ల కలను నెరవేర్చుతూ.. అయోధ్యలో దివ్య భవ్య రామ మందిర నిర్మాణం పూర్తి చేసుకుంది. ఇనుము, ఉక్కు వాడకుండా 5వ శతాబ్దపు నాగరా శైలిలో నిర్మించిన 3 అంతస్తుల రామమందిరం నిర్మాణం పూర్తి చేసుకుంది. 2024 జనవరి 22వ తేదీనే ప్రారంభోత్సవం చేసుకున్నప్పటికీ.. పూర్తి స్థాయి నిర్మాణం మాత్రం ఇటీవలె జరిగింది. దీనికి గుర్తుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేశారు.

ఇక ఈ అయోధ్య బాల రామాలయ నిర్మాణాన్ని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ చేపట్టింది. 4 వేల మందికిపైగా కార్మికులు.. 5 ఏళ్ల పాటు శ్రమించి నిర్మించారు. ఇక రూ.1800 కోట్ల ఖర్చుతో నిర్మించిన ఈ భవ్య రామ మందిరం.. 1000 ఏళ్ల వరకు ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా తట్టుకుని నిలబడేలా నిర్మించారు. ఇక ఆలయ నిర్మాణం ప్రారంభించినపుడు విరాళాలను సేకరించగా.. ఏకంగా రూ.3 వేల కోట్లు సమకూరాయి.

ఈ అయోధ్య రామమందిర నిర్మాణంలో సీబీఆర్ఐ రూర్కీ, ఐఐటీ మద్రాస్ వంటి ప్రముఖ భారతీయ సంస్థల ఇంజనీర్లు టెక్నాలజీ సహకారం అందించారు. ఢిల్లీ, ముంబై, గౌహతి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ నుంచి ఇంజనీర్లు, నిపుణులు సాంకేతిక సహకారాన్ని ఇచ్చారు. ఈ ఆలయ నిర్మాణంలో రాజస్థాన్ నుంచి తెచ్చిన బన్సీ పహార్‌పూర్ ఇసుకరాయిని ఉపయోగించారు. ఈ రాయి చెక్కడానికి సులభంగా ఉండటంతో పాటు.. ఎక్కువ మన్నికను కలిగి ఉంటుంది.

గ్రౌండ్ ఫ్లోర్‌లోని గర్భగుడిలో బాల రాముడి విగ్రహం (రామ్ లల్లా) ప్రతిష్ఠించారు. సరయూ నది నీటి జాడలు ఉన్న భూమిలో పునాది సవాళ్లను అధిగమించడానికి.. ఆలయానికి 14 మీటర్ల లోతులో కాంక్రీట్ నింపి, దానిపై గ్రానైట్ ప్లింత్‌ను ఏర్పాటు చేశారు. ప్రధాన ఆలయ నిర్మాణం పూర్తి కాగా.. మిగిలిన 70 ఎకరాల ప్రాంగణంలో ఔటర్ బౌండరీ వాల్ (పార్క్ కోట), ఆడిటోరియం, పక్షులు, జంతువుల కోసం 'పంచవటి' ల్యాండ్‌స్కేపింగ్ పనులు 2026 చివరి నాటికి పూర్తి కానున్నాయని ఆలయ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఈ అయోధ్య ఆలయం నిర్మాణ కృషి, నిర్మాణ శైలి వంటి కీలక అంశాలను.. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా వివరాలు వెల్లడించారు. కాలక్రమేణా తుప్పు పట్టే స్వభావం ఉన్న లోహాల వినియోగాన్ని పూర్తిగా నివారించి.. ఆలయ జీవితకాలాన్ని పెంచడానికి ఈ నిర్మాణం పూర్తిగా లోహం లేకుండా రూపొందించారు.

అయోధ్యలో మరో అద్భుత దృశ్యం.. జెండా ఎగరేసిన ప్రధాని మోదీ

పక్షులు, కోతులు ఆలయం లోపలికి ప్రవేశించకుండా ఉండేందుకు..ఏర్పాటు చేసిన జాలీలను ప్రభుత్వ రంగ సంస్థ అయిన మిశ్రా ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని) నుంచి సేకరించిన 12.5 టన్నుల టైటానియంతో తయారు చేశారు. ఆలయం 5వ శతాబ్దపు నాగరా శైలి నిర్మాణంలో ఉంది. మూడు అంతస్తుల్లో నిర్మించిన ఈ ఆలయం 161 అడుగుల ఎత్తు.. 235 అడుగుల వెడల్పు.. 360 అడుగుల పొడవుతో నిర్మించారు. గర్భగుడితో పాటు.. ఆలయ ప్రధాన సముదాయంలో వివిధ సాంస్కృతిక, మతపరమైన కార్యక్రమాల కోసం 5 మండపాలు ఏర్పాటు చేశారు. ఇవి నృత్య, రంగ్, గుఢ్, కీర్తన్, ప్రార్థన మండపాలు.

ఆలయ అంతర్భాగం

ఆలయ గ్రౌండ్ ఫ్లోర్‌లో దేవతలు, దేవతల చెక్కడాలతో సుమారు 160 స్తంభాలు ఉ



ంటాయి. ఇక్కడే గర్భగుడిలో మైసూర్ నల్ల గ్రానైట్‌తో చెక్కబడిన బాల రూపంలో ఉన్న రామ్ లల్లా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని 47 తలుపుల్లో 14 బంగారు పూత పూసినవి ఉన్నాయి. ఈ అంతస్తులో రామ్ దర్బార్ ఉంటుంది. ఇక్కడ రాజు రూపంలో రాముడు ఉంటాడు. సీత, లక్ష్మణుడు, హనుమంతుడి విగ్రహాలను రాజస్థాన్ నుంచి తెచ్చిన తెల్ల మక్రానా పాలరాతితో చెక్కారు. ఈ అంతస్తులో మొత్తం 132 స్తంభాలు ఉన్నాయి.

పునాది నిర్మాణంలో సవాళ్లు

ఆలయం నిర్మించే ప్రాంతం సరయూ నది నీటి జాడలు ఉన్న భూమిలో ఉంది. అందుకే ఈ భారీ నిర్మాణాన్ని నిర్మించడం ఇంజనీర్లకు పెద్ద సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే నిర్మాణ లోతును పెంచారు. ఆలయ పునాదిని 14 మీటర్ల లోతుకు తీశారు. అందులో 1.32 లక్షల క్యూబిక్ మీటర్ల రోలర్-కాంపాక్టెడ్ కాంక్రీట్‌తో నింపారు. దానిపైన స్థిరత్వం కోసం 1.5 మీటర్ల ఎత్తు గల అధిక-బలం కలిగిన రాఫ్ట్‌ను నిర్మించారు. దీనిపై తేమ, వరదల నుంచి ప్రధాన నిర్మాణాన్ని రక్షించడానికి.. సుమారు 24 వేల గ్రానైట్ రాళ్లతో తయారు చేయబడిన 6.5 మీటర్ల ఎత్తైన ప్లింత్ నిర్మించారు.

ఆలయ ప్రాంగణం, మిగిలిన పనులు

మొత్తం రామాలయ ప్రాంగణం 70 ఎకరాలు ఉంది. అందులో 20 ఎకరాల్లో ప్రధాన ఆలయం నిర్మాణం చేశారు. మరో 50 ఎకరాలు ఖాళీగా ఉండగా.. 30 ఎకరాలు గ్రీన్ బెల్ట్‌కు కేటాయించారు. ప్రధాన ఆలయ సముదాయం వెలుపల దాదాపు 750 మీటర్ల పొడవు.. 14 అడుగుల మందంతో రెండు అంతస్తుల బయటి గోడ ఉంది. కింది అంతస్తులో సూర్యుడు, శివుడు, భగవతి, గణేశుడు, హనుమాన్, మాతా అన్నపూర్ణ ఆలయాలు ఉంటాయి. పై అంతస్తు పెద్ద సంఖ్యలో భక్తులను ఉంచే ప్రదక్షిణ మార్గంగా ఏర్పాటు చేశారు. మహర్షి వశిష్ఠుడు, విశ్వామిత్రుడు, వాల్మీకి, అగస్త్యుడు, నిషాద్ రాజ్, అహల్య, మాతా శబరి అనే ఏడుగురు ఋషులకు అంకితం చేయబడిన సప్త మందిరాన్ని కూడా నిర్మించారు. ప్రస్తుతం ప్రధాన ఆలయ నిర్మాణం పూర్తయింది. మిగిలిన పనుల్లో భాగంగా 4 కిలోమీటర్ల పొడవైన బయటి కాంక్రీట్ గోడ, ఆడిటోరియం నిర్మాణం వచ్చే ఏడాది చివరి నాటికి పూర్తి అవుతుందని అంచనా వేస్తున్నారు. కోతులు, పక్షులు, ఉడుతలు మొదలైన వాటి కోసం పంచవటి అనే అటవీ ప్రాంత అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఈ పనిని జీఎంఆర్ గ్రూప్ సామాజిక బాధ్యతగా ఉచితంగా చేపట్టడం గమనార్హం.

# పెండింగ్ చలాన్లు క్లియర్ చేసుకోవడానికి ఇదే సూపర్ ఛాన్స్




**నమస్తే హైదరాబాద్ :**వాహనాలపై పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు ఉన్నవారికి మంచి అవకాశం. డిసెంబర్ 13న 4వ జాతీయ లోక్ అదాలత్ జరగనుంది. ఈ సందర్భంగా పెండింగ్ చలాన్లు, పెనాల్టీలను సెటిల్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారు. అంతేకాకుండా ఫైన్ లేదా పెనాల్టీల్లో 50 నుంచి 100 శాతం డిస్కౌంట్లు అందిస్తున్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో.. సీటు బెల్టు ధరించకపోవడం, సిగ్నల్ జంపింగ్ వంటి వాటిని సత్వరమే సెటిల్ చేసుకోవచ్చు. అయితే డ్రంక్ అండ్ డ్రైవింగ్, హిట్ అండ్ రన్, డేంజరస్ డ్రైవింగ్ వంటి.. ఇతరులకు హాని కలిగించిన కేసులను ఇక్కడ సెటిల్ చేసుకోవడానికి వీలు ఉండదు.

చలాన్లను సెటిల్ చేసుకోవాలనుకునేవారు.. తమ వాహనాలపై ఎంత పెండింగ్ చలాన్లు ఉన్నాయో తెలుసుకోవాలి. పరివాహన్ లేదా రాష్ట్ర వెబ్‌సైట్లలో ఆ సమాచారం ఉంటుంది. ఆ వివరాలు డౌన్‌లోడ్ చేసుకుని.. అవసరమైతే టోకెన్ కూడా తీసుకోవాల్సి ఉంటుంది.

ఈ ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడితే..

సీట్ బెల్ట్ లేదా హెల్మెట్ లేకుండా డ్రైవింగ్

ట్రాఫిక్ సిగ్నల్స్ జంపింగ్

అతివేగం

తప్పుడు పార్కింగ్

చెల్లుబాటు అయ్యే %ూఖజ% సర్టిఫికేట్ లేకుండా డ్రైవింగ్

లైసెన్స్ లేకుండా డ్రైవింగ్

నంబర్ ప్లేట్ లేకపోవడం లేదా వాహన ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేకపోవడం

పొరపాటుగా జారీ చేయబడిన చలాన్లు

ఏ రాష్ట్రాల్లో ఈ చలాన్లు కట్టుకోవచ్చు..

డిసెంబర్ 13 జరిగే ఈ జాతీయ లోక్ అదాలత్‌లో.. పైన పేర్కొన్న కొన్ని ట్రాఫిక్ ఉల్లంఘనలను పరిష్కరించుకోవచ్చు. ఢిల్లీ, హర్యానా, పంజాబ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ప్రజలు దీన్ని వినియోగించుకోవచ్చు.

లోక్ అదాలత్‌లో ఎలా చెల్లించాలి?

లోక్ అదాలత్ రోజున.. చలాన్లు చెల్లించాలనుకునే వ్యక్తులు వారి ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఐడీ ప్రూఫ్, చలాన్ పత్రాలతో లోక్ అదాలత్ నిర్వహించే కోర్టును వెళ్లాలి. న్యాయమూర్తులు, ట్రాఫిక్ అధికారులు డిసౌంట్, చలాన్లు ఎంత చెల్లించాలో నిర్ణయిస్తారు. కొన్ని కేసుల్లో మొత్తం చాలాన్ల నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వొచ్చు. ఒక వేళ టోకెన్ అవసరం అయితే.. %చీూూూూ% వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. అందులో ఓ ఫామ్ ఫిల్ చేసి.. అవసరమైన డాక్యుమెంట్లు పొందుపర్చాలి. అనంతరం ఫోన్‌కి గానీ, మెయిల్‌కి గానీ ఒక టోకెన్ నంబర్ వస్తుంది. ఆ టోకెన్‌పై సమయం ఉంటుంది. ఆ సమయానికి పెండింగ్ చలాన్లను డౌన్‌లోడ్ చేసుకుని ప్రత్యక్షంగా లోక్ అదాలత్‌లో హాజరు కావాల్సి ఉంటుంది. న్యాయమూర్తులు, ట్రాఫిక్ అధికారులు నిర్ణయించిన మొత్తాన్ని క్యాష్ లేదా యూపీఐ ద్వారా చెల్లించిన తర్వాత.. సెటిల్‌మెంట్ ఆర్డర్ ఇస్తారు. అంటే మళ్లీ కేసు రీఓపెన్ చేయడానికి వీలులేకుండా ఆదేశాలు ఇస్తారన్నమాట.

# బైడెన్ ఆటోపెన్‌తో చేసిన ఉత్తర్వులన్నీ రద్దు,,ట్రంప్ సర్కారు నిర్ణయం



**నమస్తే హైదరాబాద్ :**అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక ప్రకటన చేశారు. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పదవీ కాలంలో జారీ చేసిన ఆటోపెన్ ఎగ్జిక్యూటివ్ ఆదేశాలను తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ పత్రాలకు ఇకపై ఎలాంటి చట్టబద్ధత ఉండదని తెలిపారు. బైడెన్ హయాంలో దాదాపు 92 శాతం ఆదేశాలపై ఆటోపెన్‌తోనే సంతకాలు చేశారని ట్రంప్ ఆరోపించారు.

ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో ఈ విషయాన్ని వెల్లడించారు. స్లీపీ జో బైడెన్ ఆటోపెన్‌తో సంతకం చేసిన ఏ పత్రమైనా తక్షణమే రద్దు చేయబడుతుందని చెప్పారు. అవి దాదాపు 92 శాతం వరకు ఉన్నాయని గుర్తు చేశారు. వాటికి ఇకపై ఎలాంటి చట్టబద్ధత ఉండదని క్లారిటీ ఇచ్చారు. అధ్యక్షుడి నుంచి ప్రత్యేకంగా ఆమోదం లభించకపోతే ఆటోపెన్‌ను ఉపయోగించడానికి అనుమతి లేదని ట్రంప్ పేర్కొన్నారు. ఆటోపెన్ అనేది ఒక యంత్రం. ఇది ఒక వ్యక్తి సంతకాన్ని లేదా చేతిరాతను కాపీ చేసి, అనేక పత్రాలపై త్వరగా సంతకం చేయడానికి ఉపయోగపడుతుంది. వైట్ హౌస్‌లో రద్దీగా ఉండే షెడ్యూల్‌లో దీనిని వాడతారు. అయితే సంతకాల విషయంలోఅధ్యక్షుడి అనుమతి తప్పనిసరి. ఇదిలా ఉండగా.. బైడెన్ వయసు, మానసిక స్థితి కారణంగా ఎగ్జిక్యూటివ్ కార్యాలయాన్ని నియంత్రించలేక పోయారని ట్రంప్ ఆరోపించారు. బైడెన్ చుట్టూ ఉన్న రాడికల్ లెఫ్టిస్టులు, మతిలేని వ్యక్తులు అధ్యక్షుడిని దాటి నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు. "ఒకవేళ తన ఆదేశాలతోనే ఆటోపెన్ వినియోగించారని బైడెన్ చెప్పినట్లయితే.. అతను చేసిన ఆ సంతకాలు చట్టబద్ధం కావు. ఎందుకంటే ఆటోపెన్‌ను నిర్వహించిన వ్యక్తులు చట్టవిరుద్ధంగా చేశారు. దీనికి జో బైడెన్‌కు ఏమాత్రం సంబంధం లేదు. ఒకవేళ అతను ఉన్నానని చెబితే ఫోర్జరీ కింద అతనిపై అభియోగాలు మోపుతా" అని ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. ఇది మాత్రమే కాకుండా వలసలపై కూడా ట్రంప్ కఠిన వైఖరి ప్రకటించారు. వాషింగ్టన్ డీసీలో అఫ్గాన్ పౌరుడి కాల్పుల్లో ఒక నేషనల్ గార్డ్ మరణించిన నేపథ్యంలో.. అన్ని "థర్డ్ వరల్డ్ కంట్రీస్" నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. దేశీయ ప్రశాంతతకు భంగం కలిగించే వలసదారుల పౌరసత్వాన్ని రద్దు చేస్తానని.. పౌరులు కానివారికి ఇచ్చే అన్ని ఫెడరల్ ప్రయోజనాలు, రాయితీలను నిలిపివేస్తానని ఆయన ప్రకటించారు.

# శ్రీలంకలో ఆర్థిక సంక్షోభం, తమిళనాడుకి వలసలు



శ్రీలంకలో నెలకొన్న తీవ్ర ఆర్థిక సంక్షోభం అక్కడి తమిళుల జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తోంది. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటడంతో కనీసం కడుపు నింపుకోలేని దుస్థితిలో పలు కుటుంబాలు సముద్ర మార్గంలో అక్రమంగా తమిళనాడుకు శరణార్థులుగా తరలివస్తున్నాయి. ఇలా వస్తున్న వారికి తమిళనాడు ప్రభుత్వం అండగా నిలుస్తూ, పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం కల్పిస్తోంది.శ్రీలంకలో 2021 నుంచి మొదలైన ఆర్థిక సంక్షోభం ప్రజల బతుకులను అతలాకుతలం చేసింది. కోడి గుడ్డు ధర రూ.35, లీటరు పాలు రూ.1,195, కిలో పాల పొడి రూ.1,945కు చేరడంతో సామాన్యులు కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది. పసిపిల్లలకు పాలు కూడా పట్టలేని దుస్థితిలో, ఉన్న ఆస్తులు అమ్ముకుని మరీ అనేక కుటుంబాలు ప్రాణాలను పణంగా పెట్టి తమిళనాడు బాట పడుతున్నాయి. శ్రీలంకలోని తలైమన్నార్ నుంచి రామేశ్వరానికి పడవల ద్వారా రాత్రి వేళల్లో చేరుకుంటున్నారు.

# గురజాడ జీవితం భావితరాలకు ఆదర్శం

**నమస్తే హైదరాబాద్** విజయనగరం రూరల్/కల్చరల్, నవంబరు 30 మహాకవి గురజాడ అప్పారావు జీవితం భావితరాలకు ఆదర్శమని హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్‌తో పాటు పలువురు వక్తలు కొనియాడారు. గురజాడ వర్ధంతి సందర్భంగా ఆదివారం నగరంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. గురజాడ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక పీవీజీ రాజు క్షత్రియ కళ్యాణ మండపంలో గురజాడ విశిష్ట పురస్కార ప్రదానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి మానవేంద్రనాథ్ రాయ్ హాజరై మాట్లాడారు. గురజాడ వర్ధంతి సభలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందం ఇచ్చిందన్నారు. గురజాడ గృహాన్ని సందర్శించే భాగ్యం కూడా తనకు దక్కిందన్నారు. గురజాడ వ్యక్తి కాదని, శక్తిగా ఎదిగారని కొనియాడారు. గురజాడ రచనలు, పద్యాలు చదివిన అనుభవంతో తానేంతో చైతన్యవంతం అయ్యానన్నారు. ఇటువంటి మహానీయుల సంపదను కాపాడాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన గురజాడ దేశభక్తి గేయాలు, నేటి తరానికి కూడా ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఇటువంటి సభలో పాల్గొనడానికి ఆహ్వానించిన గురజాడ సాంస్కృతిక సమాఖ్య సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త, పద్మ శ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్‌కు గురజాడ విశిష్ట పురస్కారాన్ని ప్రదానం చేశారు. అవార్డు గ్రహీత ఇనాక్ మాట్లాడుతూ.. ఇటువంటి మహనీయుల పేరుతో తనను సత్కరించి, సన్మానించడం మరువలేనిదన్నారు. గురజాడ ఒక వ్యక్తిగా కాకుండా శక్తిగా ఎదిగి యావత్తు జాతిని మేల్కొలిపారన్నారు. ఆయన గృహాన్ని, సంపదను భావితరాలకు అందించే విధంగా పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గురజాడ ఉత్తమ కవితా పురస్కారాలను సిరికి స్వామినాయుడు (పార్వతీపురం), కొత్తూరు సీతారామరాజు ( కాకినాడ), మహ్మద్ అఫ్సర్ వలీషా (కోనసీమ), సునీత గంగవరపు (పల్నాడు), ఇనపకుర్తి చిన సత్యనారాయణ, చల్లపిల్ల శ్యామల (విజయనగరం)కు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయాధికారి బబిత, కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి, ఎస్పీ దామోదర్, రోటరీ మాజీ గవర్నర్ ఎం.వెంకటేశ్వరరావు, గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రతినిధులు ఎం.వెంకటేశ్వరరావు, కాపుగంటి ప్రకాష్‌రావు, ఎ.గోపాలరావు, కోలగట్ల తమ్మన్నశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురజాడ గౌరవ యాత్ర




మహాకవి గురజాడ వర్ధంతి సందర్భగా సాహితీస్రవంతి, జన విజ్ఞాన వేదిక సంయుక్త నిర్వహణలో ఆదివారం నగరంలోని గురజాడ గృహం నుంచి జిల్లా పరిషత్ వరకూ గౌరవ యాత్రను నిర్వహించారు. ఈ యాత్రలో పలువురు సాహితీవేత్తలు, రచయితలు, కవులు, నగర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన గురజాడ రచనలు- ప్రాసంగికతపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాహితీస్రవంతి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తెలకలపల్లి రవి, రచయితలు అట్టాడ అప్పలనాయుడు, గంటేడ గౌరీనాయుడు, సాహితీస్రవంతి ప్రతినిధులు చీకటి దివాకర్, జన విజ్ఞాన వేదిక ప్రతినిధి ఎంవీఎన్ వెంకటరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగిస్తూ.. గురజాడ సమాజంలో వెలుగులను నింపే ఓ శక్తిగా నిలిచారన్నారు. గురజాడ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. గురజాడ దేశభక్తి గేయాన్ని విద్యాలయాల్లో ప్రార్థనాగీతంగా ప్రకటించాలన్నారు. ఆయన పేరుతో విజయనగరంలో సాంస్కృతిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న, మయూరి హోటల్ అధినేత బాబురావు, పెద్దింటి అప్పారావు, వీఎస్ ప్రసాద్, సాహితీవేత్తలు, రచయితలు, సాహితీస్రవంతి, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి ఎంపీడీవో సాయి లీల :



**నమస్తే హైదరాబాద్** పెదకూరపాడు మండల సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని లేకపోతే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు మండల ఎంపీడీవో సాయి లీల శనివారం ఆమె మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి పెదకూరపాడు వన్ సచివాలయంలో సమయ పాలన పాటించని సిబ్బందిని మందలించారు మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు

# సినిమా



## ఓటీటీలోకి రష్మిక లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ.

బ్యాక్ టు బ్యాక్ సూపర్ హిట్ సినిమాలతో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారిపోయింది నేషనల్ క్రష్ రష్మిక మందన్నా. ప్రస్తుతం ఆమె స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తూనే మరోవైపు లేడీ ఓరియంటెడ్ మూవీస్ తోనూ మెప్పిస్తోంది. అలా రష్మిక నటించిన లేటెస్ట్ లేడీ ఓరియంటెడ్ మూవీ' ది గర్ల్ ఫ్రెండ్'. అందాల రాక్షసి సినిమాతో హీరోగా మెప్పించి, చిలసౌ సినిమాతో జాతీయ అవార్డు అందుకున్న డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ ఈ లేడీ ఓరియంటెడ్ సినిమాను తెరకెక్కించడం విశేషం. దసరా ఫేమ్ దీక్షిత్ శెట్టి రష్మికకు జోడీగా నటించాడు. నవంబర్ 07న థియేటర్లలో విడుదలైన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. అంచనాలకు మించి కలెక్షన్లు రాబట్టింది. పరిమిత బడ్జెట్ తో తెరకెక్కి రూ. 28 కోట్లకు పైగానే కలెక్షన్లు సాధించింది. టాక్సిక్ బాయ్ ఫ్రెండ్స్ ఉన్న అమ్మాయిలు పర్సనల్‌గా.. ప్రొఫెషనల్‌గా ఎలా ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని ఈ సినిమాలో చక్కగా చూపించారు డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్. దీంతో చాలా మంది అమ్మాయిలు ది గర్ల్ ఫ్రెండ్ సినిమాను ఓన్ చేసుకున్నారు.థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో రష్మిక సినిమా స్ట్రీమింగ్ పై అధికారిక ప్రకటన వెలువడింది. డిసెంబర్ 05 నుంచి ది గర్ల్ ఫ్రెండ్ సినిమాను ఓటీటీ స్ట్రీమింగ్ కు తీసుకొస్తున్నట్లు నెట్ ఫ్లిక్స్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. తెలుగుతో పాటు తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ సినిమా అందుబాటులోకి రానుంది. కాగా థియేట్రికల్ నెలరోజులు కాకముందే ది గర్ల్‌ఫ్రెండ్ ఓటీటీలోకి వస్తుండడం విశేషం.





## ఇష్టమని పిస్తా పప్పు ఇలా తిన్నారంటే..


కొంత మందికి పిస్తా పప్పు విషయంలో కొన్ని అపోహలు ఉంటాయి. వీటిని తినడం వల్ల బరువు పెరుగుతారని అనుకుంటారు. అందుకే పిస్తాపప్పులు తీసుకోవడానికి ఇష్టపడరు. కానీ ఆరోగ్య నిపుణులు మాత్రం రోజులో మితంగా పిస్తా పప్పు తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుందని అంటున్నారు. కాబట్టి రోజుకు ఎన్ని పిస్తాపప్పులు తినాలి? ఏ సమయంలో తినాలి? వంటి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..పిస్తాపప్పులు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..

డ్రై ఫ్రూట్స్ కోవకు చెందిన పిస్తాపప్పులో పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాకుండా అధిక ఫైబర్, ప్రోటీన్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా ఇతర ఆహారాలను మితంగా తినేలా చేస్తుంది. ఇవి ఆరోగ్యకరంగా బరువును నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. అంతేకాదు, పిస్తాపప్పులు మోనోశాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరంలోని వాపు సమస్యను తొలగించడంలో సహాయపడుతుంది.

పిస్తాపప్పులను అధికంగా తీసుకోవడం వల్ల కలిగే సమస్యలు ఇవే..

సాధారణంగా పిస్తాపప్పులను క్రమం తప్పకుండా తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. కానీ ఆరోగ్య నిపుణులు వాటిని ఎక్కువగా తినకూడదని హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే వీటిని ఎక్కువగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ప్రతి ఉదయం ఐదు నుంచి ఏడు పిస్తాపప్పులు తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే 7 అంత కంటే ఎక్కువ పిస్తాపప్పులు తినడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. ముఖ్యంగా దీర్ఘ కాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు పిస్తాపప్పుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి.ఎప్పుడు తినడం మంచిది?

సాధారణంగా పిస్తాపప్పులు రుచికి భలేగా ఉంటాయి. అందుకే కొందరు అపరిమితంగా తీసుకుంటారు. కానీ వాటిని మితంగా తినడమే ఎల్లప్పుడూ ఆరోగ్యానికి మంచిది. ముఖ్యంగా ఉదయం వేళల్లో పిస్తాపప్పులు తినడం మంచిది. మధ్యాహ్నం లేదా సాయంత్రం తినడం కంటే ఉదయం వాటిని తినడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు లభిస్తాయి.



## 7 రోజుల పాటు సోషల్ మీడియాకు దూరంగా ఉంటే ఏమౌతుందో తెలుసా..?

నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా మన దైనందిన జీవితంలో ఒక భాగంగా మారింది. ఉదయం నిద్రలేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు దాదాపుగా అందరూ తమ మొబైల్ స్క్రీన్లలో మునిగిపోతుంటారు.. కొన్నిసార్లు రీల్స్ చూడటం, కొన్నిసార్లు పోస్ట్‌లను లైక్ చేయడం, మరికొన్నిసార్లు మనకు తెలియకుండా స్క్రోల్ చేయడం చేస్తుంటాం. సోషల్ మీడియా మనకు మనశ్శాంతిని కలిగిస్తుందని ఎంతగా భావిస్తున్నామో, అధిక వినియోగం మన మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని తెలిస్తే మీరు షాక్ అవుతారు.ఇటీవల ప్రచురితమైన ఒక అధ్యయనంలో సోషల్ మీడియాలో అలవాటుపై ఆందోళన వ్యక్తం చేసింది. సోషల్ మీడియాకు కేవలం ఏడు రోజులు దూరంగా ఉండటం వల్ల యువతలో డిప్రెషన్ లక్షణాలు 24 శాతం తగ్గాయని ఈ అధ్యయనం కనుగొంది. ఇంకా, ఆందోళన 16.1 శాతం తగ్గింది. నిద్రలేమి వంటి నిద్ర రుగ్మతలు దాదాపు 14.5 శాతం మెరుగుపడ్డాయి. కాబట్టి, సోషల్ మీడియా మిమ్మల్ని అలసిపోయేలా చేస్తుందని, మీ నిద్రను ప్రభావితం చేస్తుందని మీరు భావిస్తే, మీరు ఖచ్చితంగా 7 రోజుల సోషల్ మీడియా డిటాక్స్‌ను ట్రై చేయండి.. మీ మానసిక ఆరోగ్యానికి గణనీయమైన తేడాను కలిగించే దశలవారీ 7 రోజుల సోషల్ మీడియా డిటాక్స్ ప్లాన్ ఏంటో ఇక్కడ చూద్దాం..

7-రోజుల సోషల్ మీడియా డీటాక్స్ ప్లాన్:1. 1వ రోజు – స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోండి. సోషల్ మీడియా నుండి మీరు ఎందుకు విరామం తీసుకోవాలనుకుంటున్నారో మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోవడం ద్వారా ప్రారంభించండి. కొంత సమయం తీసుకొని, డీటాక్స్ ద్వారా మీరు ఏం సాధించాలనుకుంటున్నారో కాగితంపై రాయండి. అంటే పెరిగిన ఏకాగ్రత, మెరుగైన నిద్ర, తగ్గిన ఒత్తిడి మొదలైనవి. మీ లక్ష్యాన్ని రాయడం వల్ల మీ మనస్సు స్వయంచాలకంగా డీటాక్స్ కోసం సిద్ధం అవుతుంది.

2. 2వ రోజు – నోటిఫికేషన్‌లను ఆఫ్ చేయండి. సోషల్ మీడియా నోటిఫికేషన్‌ల వల్ల మన మొబైల్ ఫోన్‌లను పదే పదే తీయవలసి వస్తుంది. ఈ రోజున అన్ని సోషల్ మీడియా యాప్‌ల కోసం నోటిఫికేషన్‌లను ఆఫ్ చేయండి. వీలైతే, మీ హోమ్ స్క్రీన్ నుండి యాప్‌లను తీసివేసి, వాటిని తెరవవలసిన అవసరాన్ని తగ్గించడానికి ఫోల్డర్‌లలో ఉంచండి.

3. 3వ రోజు – ఆరోగ్యకరమైన అలవాట్లను చేర్చుకోండి. మీరు ఫోన్ స్క్రోలింగ్ చేస్తూ గడిపిన సమయాన్ని సానుకూల అలవాట్లను అలవర్చుకోవడానికి ఉపయోగించుకోండి. పుస్తకం చదవడం, కొంత వ్యాయామం చేయడం, వంట చేయడం లేదా ఒక అభిరుచిని కొనసాగించడం వంటివి చేయండి. క్రమంగా, మీ మనస్సు స్క్రోలింగ్ నుండి దూరంగా వెళ్లి ఈ ఆరోగ్యకరమైన కార్యకలాపాలను అభినందించడం ప్రారంభిస్తుంది.

4. 4వ రోజు – మీ ఆఫ్‌లైన్ జీవితంతో కనెక్ట్ అవ్వండి. ఈ రోజున వీలైనంత వరకు స్క్రీన్‌లకు దూరంగా ఉండండి. కొద్ది దూరం వెళ్లండి. పార్కులో కూర్చోండి. మొబైల్ ఫోన్ లేకుండా తినండి.

## ధోని ఇలాకాలో కోహ్లీ ధమాకా..

రాంచీ ఇది టీమిండియా మాజీ కెప్టెన్, లెజెండరీ ఆటగాడు ఎంఎస్ ధోని సొంత నగరం. ఈ నగరం పేరు చెప్పగానే అభిమానులకు ముందుగా ధోని గుర్తుకొస్తాడు. అయితే సౌతాఫ్రికాతో ఇక్కడ జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌లో, ధోని ప్రాంతంలో విరాట్ కోహ్లీ తన బ్యాట్‌తో అద్భుతమైన ధమాకా సృష్టించాడు. మ్యాచ్‌కు రెండు రోజుల ముందు కోహ్లీ, తన ఆప్తమిత్రుడు ధోని ఇంటికి వెళ్లి కలిశారు. వారిద్దరి చర్చలు రహస్యమైనప్పటికీ, ఆ మీటింగ్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఆ ఉత్సాహం రెండు రోజుల తర్వాత కోహ్లీ బ్యాట్ నుంచి సెంచరీ రూపంలో బయటకు వచ్చింది. ధోని సిటీలో కోహ్లీ సెంచరీ సాధించి, ఏకంగా పలు రికార్డులను బద్దలు కొట్టడం విశేషం.రాంచీలోని స్టేడియంలో ఆదివారం (నవంబర్ 30) జరిగిన ఈ వన్డే సిరీస్ మొదటి మ్యాచ్‌లో, కోహ్లీ 38వ ఓవర్‌లో 102 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేశాడు. ఈ సెంచరీ కేవలం పరుగుల లెక్క మాత్రమే కాదు, అది పలు రికార్డుల సమాహారం.

52వ వన్డే సెంచరీ: ఇది విరాట్ కోహ్లీ వన్డే కెరీర్‌లో 52వ సెంచరీ. దీని ద్వారా ఒకే ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ (టెస్ట్‌లో 51 సెంచరీలు) రికార్డును కోహ్లీ బద్దలు కొట్టాడు.

రాంచీలో 3 సెంచరీలు: రాంచీ స్టేడియంలో కోహ్లీకి ఇది మూడో సెంచరీ. ఈ మైదానంలో ఆడిన 5 ఇన్నింగ్స్‌లలో 3 సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీతో కోహ్లీ ఏకంగా 173 సగటు, 110 స్ట్రైక్ రేట్‌తో 519 పరుగులు చేశాడు.

మూడు వేదికల్లో 3 సెంచరీలు: భారత్‌లో మూడు వేర్వేరు వేదికలలో (విశాఖపట్నం, పూణే, రాంచీ) 3 సెంచరీలు సాధించిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా కోహ్లీ రికార్డు సృష్టించాడు. ఇంతకు ముందు సచిన్ టెండూల్కర్ కేవలం వడోదరలో మాత్రమే ఈ ఫీట్‌ను సాధించాడు.

సౌతాఫ్రికా పై రికార్డు: సౌతాఫ్రికా పై అత్యధిక సెంచరీలు (6) చేసిన భారతీయ ఆటగాడిగా కోహ్లీ నిలిచాడు. దీని ద్వారా డేవిడ్ వార్నర్, సచిన్ టెండూల్కర్ (5 సెంచరీలు) రికార్డును కోహ్లీ అధిగమించాడు.

చరిత్రలో 7000వ సెంచరీ: అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో నమోదైన 7000వ సెంచరీ ఇదే కావడం మరో విశేషం.

స్వదేశంలో 50ం స్కోర్లు: భారత గడ్డపై వన్డేల్లో 59వ సారి 50 లేదా అంతకంటే ఎక్కువ స్కోరు చేసి, స్వదేశంలో అత్యధిక 50ం స్కోర్ల రికార్డును కోహ్లీ సచిన్ టెండూల్కర్ (58) నుంచి సొంతం చేసుకున్నాడు.

నెం.1 భాగస్వామ్యం: ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మతో కలిసి సాధించిన సెంచరీ భాగస్వామ్యం, వన్డే క్రికెట్‌లో కోహ్లీ-రోహిత్ జోడీ సగటును 58 కంటే ఎక్కువకు పెంచింది. ఇది ప్రపంచంలోనే అత్యుత్తమ వన్డే పార్టనర్ షిప్ యావరేజ్.




## కోహ్లీ రోహిత్‌ల మ్యాజిక్..

భారత్, సౌతాఫ్రికా మధ్య మూడు వన్డేల సిరీస్‌లో మొదటి మ్యాచ్ జార?ండ్‌లోని రాంచీలో జరిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సౌతాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్ ముందుగా బౌలింగ్ ఎంచుకోవడంతో, టీమిండియా మొదట బ్యాటింగ్‌కు దిగింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీతో (135 పరుగులు), కెప్టెన్ కేఎల్ రాహుల్, రోహిత్ శర్మల హాఫ్ సెంచరీలు తోడవడంతో, భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 349 పరుగుల భారీ లక్ష్యాన్ని సౌతాఫ్రికా ముందు ఉంచింది.భారత జట్టు బ్యాటింగ్ ఆరంభంలో యశస్వి జైస్వాల్ (18) త్వరగా ఔట్ అయినప్పటికీ ఆ తర్వాత వచ్చిన సీనియర్ ఆటగాళ్లు జట్టు ఇన్నింగ్స్‌ను పటిష్టం చేశారు. ఓపెనర్ రోహిత్ శర్మ తన ఫామ్‌ను కొనసాగిస్తూ వరుసగా మూడో హాఫ్ సెంచరీని (51 బంతుల్లో 57 పరుగులు) పూర్తి చేశాడు. మార్కో యాన్సెన్ బౌలింగ్‌లో ఔట్ అవ్వడానికి ముందు.. రోహిత్, విరాట్ కోహ్లీతో కలిసి జట్టుకు బలమైన పునాది వేశాడు.

రన్ మెషీన్ విరాట్ కోహ్లీ సెంచరీతో చెలరేగిపోయాడు. 102 బంతుల్లో 52వ వన్డే సెంచరీ పూర్తి చేసుకున్న కోహ్లీ, తన ఇన్నింగ్స్‌ను 120 బంతుల్లో 135 పరుగుల వద్ద ముగించాడు. ఈ ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 7 సిక్స్‌లు ఉన్నాయి. ఈ సిరీస్‌కు ముందు కోహ్లీ వన్డే ఫార్మాట్‌లో 52 సెంచరీలతో సచిన్ రికార్డును బద్దలు కొట్టిన సంగతి తెలిసిందే.కోహ్లీ ఇన్నింగ్స్‌కు కెప్టెన్ కేఎల్ రాహుల్ అద్భుతమైన సహకారం అందించాడు. కేఎల్ రాహుల్ 56 బంతుల్లో 60 పరుగులు చేసి, కెప్టెన్‌గా తన చివరి ఐదు ఇన్నింగ్స్‌లలో నాలుగో హాఫ్ సెంచరీని నమోదు చేశాడు. కోహ్లీ, రోహిత్ శర్మ మధ్య 100 పరుగుల భాగస్వామ్యం, ఆ తర్వాత కోహ్లీ, కేఎల్ రాహుల్ మధ్య వచ్చిన భాగస్వామ్యాలు భారత జట్టు భారీ స్కోరుకు కారణమయ్యాయి.

యశస్వి జైస్వాల్ (18), రుతురాజ్ గైక్వాడ్ (8), వాషింగ్టన్ సుందర్ (13) తక్కువ స్కోర్లకే ఔటైనా, చివర్లో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 20 బంతుల్లో 32 పరుగులు చేసి, స్కోరు 349కి చేర్చడంలో తోడ్పడ్డాడు. సౌతాఫ్రికా బౌలర్లు చివరి ఓవర్లలో కోలుకొని భారత జట్టును కట్టడి చేయగలిగారు. సౌతాఫ్రికా తరఫున నాంద్రే బర్గర్, కార్బిన్ బాష్, మార్కో యాన్సెన్, ఓట్నీల్ బార్ట్‌మాన్ తలో 2 వికెట్లు పడగొట్టారు. భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 349 పరుగులు చేయడంతో, సౌతాఫ్రికా జట్టు విజయానికి 350 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉంది.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..